నేటి దినపత్రిక
# సూర్య
ఆదివారం
18 ఫిబ్రవరి
2024
పేజీలు 11
అమరావతి
గుంటూరు, కృష్ణా, ఎన్టీఆర్

# గుంటూరు గడ్డ..
# తాడిశెట్టి సోదరుల అడ్డా..!

గుంటూరులో మళ్లీ తమ రాజకీయ వైభవాన్ని కొనసాగించేందుకు తాడిశెట్టి సోదరులు సిద్ధమవుతున్నారు. తెదేపాలో అరంగ్రేటం చేసి తమ సెకండ్ ఇన్నింగ్ ప్రారంభించేందుకుసన్నాహాలు చేసుకుంటున్నారు. అందులో భాగంగా సోమవారం గుంటూరులో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిసింది. 2004లో గుంటూరు పశ్చిమ నుంచి తాడిశెట్టి వెంకట్రావు కాంగ్రెస్ పార్టీ తరపున పోటీచేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. 2009 నుంచి రాజకీయాలకు వెంకట్రావు దూరంగా ఉన్నారు. సోదరుడు మురళి రాజకీయాల్లో కొనసాగుతున్నారు. రాజకీయాల్లో కుట్రలు, కుతంత్రాలను అధిగమించి ముందుకు సాగుతున్నారు. 2004లో గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి గెలుపొందిన తాడిశెట్టి వెంకట్రావు స్థానిక ప్రజలకు చేదోడు వాదోడుగా ఉండి తనదైన శైలిలో ప్రజల్లో మంచి గుర్తింపు పొందారు.



- మీ వెంటే మేమంటూ అడుగులేస్తున్న జన ప్రభంజనం
- విద్యార్థి దశ నుంచే రాజకీయ రంగప్రవేశం
- రాజకీయంగా కుట్రలను, కుతంత్రాలను ఎదుర్కొని అడుగు ముందుకు వేసిన వైనం
- ప్రతినిధిగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసిన వైనం
- 19న ఆత్మీయులు, అభిమానులతో సమ్మేళన సభ

2లో

(గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో)



## పాల రైతులకు చేయూత

- కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి వెల్లడి
- జగనన్న పాల వెల్లువ పథకంపై పరిశీలన
- పాల రైతుల సమస్యల పరిష్కారానికి కృషి

వివరాలు 2లో...

అనుమానిత లావాదేవీలపై
## దృష్టిసారించాలి



బ్యాంకు అధికారులతో సమావేశంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు

వివరాలు 2లో..

చిట్టడవిని తలపిస్తున్న
## జగనన్న కాలనీలు



- గృహాలు నిర్మించుకోలేక చేతులెత్తేస్తున్న లబ్ధిదారులు
- పూర్తి స్థాయిలో గృహ నిర్మాణం జరిగేనా ?

వివరాలు 2లో



అర్హులైన జర్నలిస్టులందరికీ
## ఇళ్ల స్థలాలు

భూముల గుర్తింపు చర్యలు వేగవంతం చేయాలి

ఆర్డీవోలను ఆదేశించిన కలెక్టర్ రాజాబాబు

మచిలీపట్నం, మేజర్‌న్యూస్ : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పథకం కింద భూమి గుర్తింపు చర్యలు వేగవంతం చేయా లని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు అధికారులను

మిగతా 2లో

(మొదటిపేజీ తరువాయి)



## అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు

ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ వారి చాంబర్లో జిల్లా స్థాయి హౌసింగ్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఇప్పటివరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పథకం క్రింద తీసుకున్న చర్యలు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల పథకం కింద ఇప్పటివరకు కృష్ణాజిల్లాలో 258 దరఖాస్తులు అందాయన్నారు. సమాచార శాఖ కమిషనర్ వారి కార్యాలయం ప్రాథమిక స్క్రూటీని అనంతరం అందిన ఈ దరఖాస్తులను ఆయా మండల తాసిల్దారులకు పంపడం జరిగిందని అన్నారు. వీటిని తాసిల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హుల జాబితా రూపొందించారని అన్నారు. ఆయా మండలాల్లో ప్రభుత్వ భూముల లభ్యత గురించి కలెక్టర్ ఆరా తీశారు. ప్రభుత్వ భూములు అందుబాటులో లేని చోట్ల ప్రైవేటు పట్టా భూములు కొనుగోలు చేయుటకు, ఆయా ప్రాంతాల్లో భూముల ధరలను బట్టి అవసరమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జగనన్న లేఔట్లలో ప్లాటులు అందుబాటులో ఉన్నచోట్ల కేటాయించుటకు జర్నలిస్టుల అంగీకారం తీసుకోవాలన్నారు. వర్కింగ్ జర్నలిస్టులలో కొంతమంది వారి భాగస్వాముల పేరిట జగనన్న లేఔట్లలో ఇళ్ల స్థలాలు ఇప్పటికే పొందిన కారణంతో అనర్హులయ్యారని, అట్టి వారికి మినహాయింపు ఇవ్వాలని కమిటీలో జర్నలిస్టు సభ్యులు కలెక్టర్ ను కోరగా, ప్రభుత్వ నిబంధనల మేరకు జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడం జరుగుతుందన్నారు. విజయవాడ నగరానికి సమీపంలో పెనమలూరు కంకిపాడు, గన్నవరం వంటి మండలాలకు, జిల్లా ప్రధాన కేంద్రం మచిలీపట్నం, గుడివాడ డివిజన్ కేంద్రాల్లో స్థలాల కోసం ఎక్కువ మంది జర్నలిస్టులు దరఖాస్తు చేసుకున్నారని, అదేవిధంగా రాష్ట్రస్థాయిలో అక్రిడేషన్ పొందిన జర్నలిస్టులు రాష్ట్రంలో ఏ జిల్లాలో అయినా సరే ఆప్షన్ ఇచ్చుకునే అవకాశం ఉన్నందున అట్టివారు కూడా నగరాలకు సమీపంలో గల మండలాల్లో ఆప్షన్ ఇచ్చారని, మరి కొన్ని దరఖాస్తులు వచ్చే అవకాశం ఉందని డిఐపిఆర్ఓ ఎం. వేంకటేశ్వర ప్రసాద్ తెలుపగా, అట్టి మండలాల్లో ఈ పథకం విస్తరణ కోసం అదనపు భూమి గుర్తించాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ కె. చంద్రశేఖరరావు, బందరు, గుడివాడ, ఉయ్యూరు ఆర్డీవోలు ఎం వాణి, పద్మావతి, డి రాజు, జర్నలిస్టు సభ్యులు ఏ శేషబాబు కే గణేష్ కుమార్, కే సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## అనుమానిత లావాదేవీలపై దృష్టిసారించాలి

- బ్యాంకు అధికారులతో సమావేశంలో కలెక్టర్ ఎస్.డిల్లీరావు



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ :** త్వరలో సాధారణ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అనుమానిత లావాదేవీలపై బ్యాంకులు దృష్టిసారించాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు బ్యాంకుల అధికారులను ఆదేశించారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో శనివారం కలెక్టర్ డిల్లీరావు.. ఎల్‌డీఎం కె.ప్రియాంకతో కలిసి ప్రభుత్వ, ప్రైవేటు బ్యాంకుల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ త్వరలో ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అనుమానిత, అసాధారణ లావాదేవీలపై ప్రత్యేకంగా దృష్టిసారించాలని.. ఈ విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. రోజువారీగా జరిగే డిపాజిట్లు, విత్‌డ్రాలపై పటిష్ట నిఘా, పర్యవేక్షణ అవసరమని.. ఆదాయ పన్ను, ఆర్‌బీఐ మార్గదర్శకాలు, ఎన్నికల నిబంధనల మేరకు అత్యంత పారదర్శకంగా, జవాబుదారీతనంతో వ్యవహరించాలని సూచించారు. డిజిటల్ ప్లాట్‌ఫామ్స్ ద్వారా కూడా లావాదేవీలు ఎక్కువగా జరుగుతున్న నేపథ్యంలో గట్టి పర్యవేక్షణ అవసరమన్నారు. త్వరలో ప్రత్యేక ఫామ్‌లు అందుబాటులోకి రానున్నాయని.. వాటిద్వారా బ్యాంకులు సమాచారం అందించాల్సి ఉంటుందన్నారు. ఈ ప్రక్రియ సమన్వయానికి జిల్లాస్థాయిలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ (ఎల్‌డీఎం) నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని.. బ్యాంకులు కూడా ప్రత్యేకంగా నోడల్ అధికారులను నియమించుకోవాల్సి ఉంటుందన్నారు. ఎన్నికలకు సంబంధించి నిబంధనల ఉల్లంఘనకు పాల్పడితే చట్ట ప్రకారం చర్యలు తప్పవని కలెక్టర్ డిల్లీరావు స్పష్టం చేశారు. సమావేశంలో వివిధ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు.



# గుంటూరు గడ్డ.. తాడిశెట్టి సోదరుల అడ్డా..!





**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** 2009 నుంచి ఇప్పటి వరకు గుంటూరు జిల్లా రాజకీయాలకు దూరంగా ఉన్న తాడిశెట్టి సోదరులు తమదైన వ్యూహంతో మళ్లీ రాజకీయ అవనికపై కనిపించబోతున్నారు. అందులో భాగంగా అనుచరులతో ఈనెల 19న గుంటూరులో ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేశారు. తాడిశెట్టి వెంకట్రావు, మురళి ఇద్దరు గుంటూరు పశ్చిమ నియోజకవర్గం నుంచి రంగ ప్రవేశం చేస్తున్నారని తెలియడంతో ఆయన అనుచరులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గుంటూరులో రాజకీయంగా ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న రాజకీయ నాయకులుగా తాడిశెట్టి సోదరులకి ప్రత్యేక గుర్తింపు ఉంది. గుంటూరు గడ్డ... రాజకీయంగా తాడిశెట్టి సోదరులైన మాజీ ఎమ్మెల్యే తాడిశెట్టి వెంకట్రావు, గుంటూరు నగర మాజీ డిప్యూటీ మేయర్ తాడిశెట్టి మురళీమోహన్ ల అడ్డా అనేది వారి వెంట నడిచే జనబలమే స్పష్టం చేస్తోంది.. నమ్మిన వారి కోసం వెనకడుగు వేయకుండా వారిరువురు ముందుంటారనేది జగమెరిగిన అక్షర సత్యం. విద్యార్థి దశ నుంచే ప్రజాసేవ చేయాలని ముక్కు వతో రాజకీయాల వైపు పయనించిన తాడిశెట్టి వెంకట్రావు అంచెలంచెలు గా ఎన్నో పదవులను అలంకరించారు. ఎన్ఎస్‌యుఐతో రాజకీయ ఆరంగేట్రం చేసిన వెంకట్రావు అనేకమంది విద్యార్థుల సమస్యలను పరిష్కరించారు. అలానే యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులై విద్యార్థుల సమస్యలతో పాటు అనేక ప్రజా సమస్యలపై పోరాటంనిర్వహించారు. అప్పట్లో ఆయన ఎదుగుదలను కొంత మంది ఓర్పుకోలేక రాజకీయంగా అనగదొక్కేందుకు కుట్రలు చేసిన లెక్కచేయకుండా ముందుకు సాగిన ఆయనకు అధిష్ఠానం ప్రత్యేక గుర్తింపు ఇచ్చింది. అందులో భాగంగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థిగా సీటు కేటాయించింది. ఆయనపై ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసి నా ఘన విజయం సాధించి, ప్రజా ప్రతినిధిగా అసెంబ్లీలో అడుగుపెట్టి నియోజకవర్గాన్ని ఎంతో అభివృద్ధి చేశారు. అప్పట్లో సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి, క్యాబినెట్ మంత్రుల పై ఒత్తిడి తెచ్చి పేద ప్రజల కోసం రాజీవ్ గృహకల్ప, ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం,పెన్షన్లు,జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలతో పాటు అనేక ప్రజా సమస్యలను పరిష్కరించడంలో సఫలీకృతులయ్యారు. తన సోదరుడి బాటలోనే రాజకీయ రంగ ప్రవేశం చేసిన తాడిశెట్టి మురళీమోహన్ గుంటూరు నగర డిప్యూటీ మేయర్ గా సేవా కార్యక్రమాలను కొన సాగించి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి ఆదరాభిమానాలను పొందారు.రాష్ట్రంలోని అప్పటి నియోజకవర్గాలలో ఎమ్మెల్యేల తోపాటుగా మంత్రులు సైతం గుంటూరు పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే తాడిశెట్టి వెంకట్రావు తన నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి, ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై చర్చించి ఆదర్శంగా తీసుకోవడం అప్పట్లో చర్చనీయాంశంగా మారింది.నేపథ్యంలో ' ది లైన్ ఇస్ బ్యాక్ ' అనే నినాదంతో ఈనెల 19వ తేదీ సోమవారం గుంటూరు నగరంలో ఆత్మీయులు, అభిమానుల తో కుల మతాలకతీతంగా సమ్మేళన సమావేశం నిర్వహిస్తూ మన ముందుకు వస్తున్న తాడిశెట్టి సోదరులకు అండగా ముందుకు నడిచేందుకు సిద్ధం కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అనుచరులు పిలుపునిస్తున్నారు.

# చిట్టడవిని తలపిస్తున్న జగనన్న కాలనీలు





**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జగనన్న కాలనీలు చిట్టడవిని తలపిస్తూ విష పురుగులకు నివాసం గా మారాయి. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రతి పేదవాడికి గృహం ఉండాలనే ఉద్దేశ్యంతో ఒకొక్క లబ్ధిదారునికి సెంటున్నర చొప్పున జగనన్న లే అవుట్లలో కేటాయించారు. లబ్ధిదారులు గృహ నిర్మాణం చేపట్టేందుకు మాత్రం ఆశక్తి చూపడం లేదు. గృహ నిర్మాణాలకు లబ్ధిదారులను ప్రోత్సహించేందుకు అధికారులు కానీ, ప్రజాప్రతినిధులు కానీ దృష్టి సారించడం లేదు. జగనన్న కాలనీలలో కొన్ని గృహాలు పునాదులలోనే ముల్లచెట్లతో అసం పూర్తిగా దర్శనం ఇస్తున్నాయి. మండల పరిధిలోని అశ్వరావుపాలెం గ్రామంలో ఆ గ్రామంతో పాటు అవనిగడ్డలోని కొంత మంది నివాసితులకు నివేశన స్థలాలు కేటాయించారు. అయితే గృహ నిర్మాణాలు చేపట్టడానికి మాత్రం లబ్ధిదారులు ముందుకు రావడం లేదు. పొదలు, ముల్లచెట్లు అసంపూర్తి గృహ నిర్మాణాలతో కాలనీ రహదారి పెద్ద పెద్ద గుంటలు ఏర్పడి ఇంటి నిర్మాణ సామాగ్రి తెచ్చుకోవాడానికి లబ్ధిదారులు పదరాని పాట్లు పడుతున్నారు. దీంతో లబ్ధిదారులు కొన్ని పునాదుల వరకు, కొంత మంది బేస్‌మెంట్ లెవల్, మరికొంత మంది రూఫ్ లెవల్‌కు గృహ నిర్మాణాలు చేపట్టి నిర్మాణ పనులు నిలిపి వేశారు. నవరత్నాల్లో భాగంగా 4 సంవత్సరాల క్రితం లబ్ధిదారులకు 105 మందికి నివేశన స్థలాలకు జగనన్న లే అవుట్‌ను ఏర్పాటు చేశారు. గ్రామంలో లే అవుట్ ఎంపికలో పారదర్శకత లేదని ఈ ప్రాంతంలో గృహాలు నిర్మించుకునేందుకు అనువైన స్థలం కాదని లబ్ధిదారులు అధికారులకు, ప్రజా ప్రతినిధులకు పలు మార్లు మొరపెట్టుకున్నారు. గ్రామ స్మశాన వాటికకు ఎదురుగా లే అవుట్ రావడం దీంతో రహదారి కూడా సరిగా లేకపోవడం గృహ నిర్మాణాలకు అడ్డంకులు ఏర్పడుతున్నాయి. ఇందులో 105 మందికి నివేశన స్థలాలు కేటాయించగా 40 మందికి అవనిగడ్డకు చెందిన వారికే లబ్ధిదారులుగా ఎంపిక చేశారు. ఆ గ్రామంలో మాకు నివేశన స్థలాలు ఏంటి అని అప్పట్లోనే అవనిగడ్డ వాసులు అధికారులను ప్రజా ప్రతినిధులను నిలదీశారు. 82 మందికి ఇళ్ళ నిర్మాణాలకు అనుమతులు ఇవ్వగా ఇందులో 44 మంది మాత్రమే గృహ నిర్మాణాలు చేపట్టేందుకు ముందుకు వచ్చినప్పటికి పూర్తి స్థాయిలో గృహ నిర్మాణాలు మాత్రం జరగడం లేదు. ఎడ్లంక లే అవుట్‌లో మెరక పనులు నేటికి పూర్తి కాకపోవడం, మౌళిక సదుపాయాలైన విద్యుత్, త్రాగు నీరు అందించడంలో అధికారులు చొరవ చూపకపోవడంతో గృహనిర్మాణ లబ్ధిదారులు కూడా గృహ నిర్మాణాలకు ఆశక్తి చూపడం లేదు. అధికారులు, ప్రజా ప్రతినిధులు గృహ నిర్మాణాలపై చొరవ తీసుకుని జగనన్న లే అవుట్లలో మౌళిక సదుపాయాలు కల్పించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

# పాల రైతులకు చేయూత

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో :** రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ప్రవేశ పెట్టిన జగనన్న పాలవెల్లువ కార్యక్రమం క్షేత్రస్థాయిలో అమలు జరుగుతున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించేందుకు శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి, సం యుక్త కలెక్టర్ జి.రాజకుమారి తో కలసి ప్రత్తి పాడు, పెదనందిపాడు మండలం గిరిజవోలులోని బల్క్ మిల్క్ కూలింగ్ యూనిట్లు, పాల సేకరణ కేంద్రాలను పరిశీలించారు. తొలుత ప్రత్తిపాడులోని గ్రామ సచివాలయం 3 వద్ద ఏర్పాటు చేసిన పాల సేకరణ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించి పాలు పోస్తున్నటువంటి రైతులతో మాట్లాడి లీటరుకు ఎంత ఇస్తున్నారనే విషయాన్ని అడగం జరిగింది. రైతులు లీటరుకు రూ.60/- లు ఇస్తున్నారని గిట్టుబాటు అవుతున్నట్లు తెలిపారు. అనంతరం గిరిజవోలుగుంటపాలెం లోని పాల సేకరణ కేంద్రాన్ని పరిశీలించారు. కేంద్రంలో పాలు పోస్తున్నటువంటి రైతులతో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో పాలు పోస్తే లీటరుకు ఎంత వచ్చేవి, ఇప్పుడు ఎంత ఇస్తున్నారు అని రైతులను ఈ సందర్భంగా అడిగి తెలుసుకున్నారు. గతంలో లీటరుకు రూ.41/- లు ఇవ్వగా, ఇప్పుడు రూ.60/- వరకు ఇస్తున్నారని రూ.20/-ల వరకు లాభం చేకూరుతున్నట్లు రైతులు జిల్లా కలెక్టర్ కు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ పంచాయితీ సెక్రెటరీలు, యంపీడీఓ లు, ప్రత్యేక అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి సాంకేతిక సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. పంచాయితీ సెక్రెటరీలు, ప్రమోటర్స్, గ్రామ వాలంటీర్లు రిజిస్టర్ అయిన రైతులకు అవగాహన కల్పించి పాల సేకరణ కేంద్రాల్లో పాలు పోసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పాల సేకరణ సందర్భంగా పాలు టెస్టింగ్ చేసే యంత్రాలు, బిల్ జనరేట్ చేసే యంత్రాలలో సాంకేతిక సమస్యలు లేకుండా చూసి రైతులకు ఎప్పటికప్పుడు రశీదులు అందించాలని, పాల సేకరణ కేంద్రాల్లో పని చేసేటువంటి సిబ్బందికి సరైన శిక్షణ అందించాలని ఈ సందర్భంగా పశు సంవర్ధక శాఖ జేడీ ని జిల్లా కలెక్టర్ ఆదేశించడం జరిగింది. రైతులకు ఆదాయం కల్పించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం బిఎంసీ లను ఏర్పాటు చేసిందని, దీని వలన రైతులకు లీటరుకు రూ.20/- వరకు లాభం వస్తుందని, సిబ్బంది అందరు మనసుపెట్టి సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ డిప్యూటీ సిఈఓ జె.మోహన్ రావు, పశు సంవర్ధక శాఖ జె.డి వెంకటేశ్వర్లు, వాలంటీర్లు పాల్గొన్నారు.

# ఉద్యోగుల ఉద్యమ తీవ్రత ప్రభుత్వానికి తెలిసేలా పోరాటం చేద్దాం...

## 20న నిరసన కార్యక్రమంలో జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో హాజరు కావాలి

### ఏపీ జేఏసీ ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ ఎ. విద్యాసాగర్



**విజయవాడ మేజర్ న్యూస్ :** ఉద్యోగులు ఎదుర్కొంటున్న అన్ని ప్రధాన సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించేంతవరకు ఉద్యమాన్ని దశల వారీగా తీవ్రతరం చేసేందుకు సిద్ధం కావాలని ఏపీ జెఏసి ఎన్టీఆర్ జిల్లా చైర్మన్ ఎ. విద్యాసాగర్ అన్నారు. గాంధీనగర్ లోని ఎన్జీవో హోం జిల్లా కార్యాలయంలో శనివారం సాయంత్రం జరిగిన కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు మనం చేస్తున్న ఆందోళన కార్యక్రమాలు రానున్న రోజుల్లో మరింత తీవ్రంగా చేయనున్నామన్నారు. ఇప్పుడు మనం పోరాడి సాధించుకోకపోతే భవిష్యత్తులో చరిత్ర హీనులుగా మిగిలిపోతామన్నారు. భవిష్యత్ తరాల నాయకులకు స్ఫూర్తిదాయకంగా మన పోరాటం ఉండాలని పిలుపునిచ్చారు ఉద్యోగులు ఉపాధ్యాయుల పట్ల ఇటువంటి విధానాలు గతంలో ఎప్పుడూ లేవన్నారు. ప్రస్తుత ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను ఎదుర్కొనేలా ఏపీ జేఏసీలోని ఉద్యోగ సంఘాలన్నీ నిరంతరం చర్చించుకుని అప్పటికప్పుడు అవసరమైతే ప్రణాళికలను మార్చుకుని జేఏసీ ఇచ్చిన పిలుపులో భాగంగా తలపెడుతున్న ప్రతి కార్యక్రమం విజయవంతంగా నిర్వహించి ప్రభుత్వంలో కదలిక తేవాలన్నారు. ప్రతిసారి వాయిదాలతో పబ్బం గడుపుకుంటున్న ప్రభుత్వం ఈసారి మాత్రం యుద్ధ ప్రాతిపదికన మన ప్రధాన స మస్యల పరిష్కారం కోసం తప్పనిసరిగా ఖచ్చి తమైన నిర్ణయాన్ని ప్రకటించే మన ఉద్యమ తీవ్రత ఉండాలన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఎన్జీ జీవో సంఘం కార్యదర్శి ఎండీ.ఇక్బాల్ మాట్లాడుతూ గత 34 సంవత్సరాలుగా తాను ఎంతోమంది ముఖ్యమంత్రులను, ప్రభుత్వాలను చూశానన్నారు. ఎంతోమంది ముఖ్యమంత్రులు ఉద్యోగ సంఘాల చర్చల్లో పాల్గొని వారి సమస్యలను మానవతా దృక్పథంతో పరిశీలించే వారన్నారు. కానీ ప్రస్తుత ప్రభుత్వం మాత్రం ఉద్యోగుల పట్ల అమానవీయంగా ప్రవర్తిస్తోందన్నారు. ఈ ప్రభుత్వ పాలన పోకడలను, ఉద్యోగ సంఘాల పట్ల ప్రభుత్వానికి ఉన్న చులకన భావాన్ని పోగొట్టేలా ఈనెల 27వ తేదీన నిర్వహించనున్న చలో విజయవాడ కార్యక్రమంలో లక్షలాదిమంది ఉద్యోగులు పాల్గొనేలా కార్యవర్గంలోని ప్రతి ఒక్కరు బాధ్యత తీసుకోవాలన్నారు. సమావేశంలో ఏపీ జెఏసి విజయవాడ నగర అధ్యక్షులు సిహెచ్ శ్రీరామ్, నాలుగవ తరగతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు వి ఎస్ సాయిరాం, పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ చైర్మన్ ఎ. సాంబశివరావు, ఏపీ జేఏసీ కార్యదర్శి టి. కిషోర్, పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి విష్ణువర్ధన్, రవాణా శాఖ ఉద్యోగుల జోనల్ అధ్యక్షులు ఎం. రాజుబాబు, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాసరావు, గ్రామ వార్డు సచివాలయం ఉద్యోగ సంఘ ప్రతినిధి శ్రీధర్ తదితరులకు సహా జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# చల్లపల్లి రాజా హైస్కూల్ వార్షికోత్సవం

**చల్లపల్లి మేజర్ న్యూస్ :** శ్రీమంతు రాజా యార్లగడ్డ శివరామప్రసాద్ హైస్కూల్ 92వ వార్షికోత్సవం శనివారం ఘనంగా జరిగింది. సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఎమ్మీవోలు జివిఎన్బి.గోపాల్, పి.వెంకటేశ్వరరావు, అరజా వెంకటేశ్వరరావు, హెచ్ఎం ఎస్.సుదర్శన ప్రసాద్, ఇన్చార్జి టీఆర్వీఎల్.వరప్రసాద్, పురిటిగడ్డ కళాశాల హెచ్ఎం కేబీఎన్. శర్మ తదితరులు పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ప్రతిభావంతులు కావాలని ఆకాంక్షించారు. చల్లపల్లి రాజా విద్యాసంస్థ ఎందరో పేద విద్యార్థుల జీవితాలకు బంగారుబాటలు వేసిందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యావిషయక అంశాల్లో విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులను అతిథుల చేతులమీదుగా ప్రదానం చేశారు.



# ఉద్యోగులపై ప్రభుత్వానికి చిన్న చూపు తగదు



## డిమాండ్ల సాధనకై పోరాటానికి సిద్ధం

## ఉద్యోగులకు ప్రభుత్వంపై నమ్మకం సన్నగిల్లుతోంది

## కాల యాపన కోసమే జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాలు

### ఏపీ జెఏసి రాష్ట్ర సెక్రటరీ జనరల్ హృదయ రాజు

**విజయవాడ మేజర్ న్యూస్ :** గత రెండున్నరసంవత్సరాలుగా రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు 12సార్లు జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాలు నిర్వహించారని, ఉద్యోగులకు సంబంధించి ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదని కనీసం ఉద్యోగులు దాచుకున్న సొమ్ము కూడా చెల్లించని ప్రభుత్వాన్ని యింత వరకు చూడ లేదని నిజానికి ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఉద్యోగులు కోరుతున్న ఆర్థిక, ఆర్థికేతర, సామాజిక సమస్యలు పరిష్కరించడానికి గంట సమయం సరిపోతుందని ఏపీ జెఏసి స్టేట్ సెక్రటరీ జనరల్ రాజు అన్నారు. ఉద్యోగ సంఘాల జేఏసీ పిలుపు మేరకు నగర శాఖ గాంధీనగర్‌లో అలంకార్ థియేటర్ సమీపంలో గల ధర్నా చౌక్ లో శనివారం నిర్వహించిన నిరసన ధర్నా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సం దర్భంగా హృదయ రాజు మాట్లాడుతూ ఉద్యోగుల జేఏసీ తమ సమస్యల పరి ష్కారం కోసం ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిచ్చేందుకు సిద్ధమవుతున్న తరుణంలో మంత్రుల బృందంతో చర్చలకు పిలవడం దుర్మార్గమైన చర్యగా పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యోగ సంఘాల నాయకులు 25 సార్లకు పైగా ముఖ్యమంత్రితో సమావేశమై సమస్యల పరిష్కారం కోసం చర్చించామని న్యాయ మైన డిమాండ్లను సాధించు కున్నామన్నారు. ఈ ప్రభుత్వంలో గత 57 నెలలుగా ఒక్కసారి కూడా ముఖ్యమంత్రిని ఉద్యోగ సంఘాల నాయకులెవరూ కలవలేకపోయామన్నారు. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా, లేక నియంతృత్వ పాలనలో ఉన్నామో తెలియని ఒక అయోమయ స్థితిలో రాష్ట్ర ప్రజలు, ఉద్యోగులు ఉన్నారన్నారు. ఈ ప్రభుత్వం ఉద్యోగుల మనోభావాలకు వ్యతిరేకంగా, వారి ఆత్మ గౌరవాన్ని దెబ్బతీసేలా వ్యవహరిస్తోందన్నారు. వారిని చాలా హీనస్థితికి దిగజార్చేలా ఒక పద్ధతి ప్రకారం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఇటీవల ప్రభుత్వ ఉద్యోగుల సంఖ్య మొత్తంగా చూస్తే ఉద్యోగుల తో పాటు పెన్షనర్లు, ఔట్సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్నవారు, ప్రభుత్వ రంగ సొసైటీలలో విధులు నిర్వహిస్తున్న వారితో కలిపి సుమారు 15 లక్షల పైబడి ఉండవచ్చని సంఘంలోని కొందరు తనకు తెలియజేసినట్లు చెప్పారు. మనందరికీ ప్రజాస్వామ్యయుతంగా నిరసన తెలిపే హక్కు వుంద న్నారు. ప్రతి ఉద్యోగి గుర్తుంచుకొని సరైన సమయంలో ప్రభుత్వానికి తమ సత్తాను చూపేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఎన్జీవో సంఘం అధ్యక్షులు ఎ. విద్యాసాగర్ మాట్లాడుతూ మన ఆందోళనలకు ప్రభుత్వం దిగివచ్చి సమస్యలను పరిష్కరించకపోతే తర్వాత ఏం చేయాలనేది కూడా అతి త్వరలో ఉద్యోగులకు తెలియ చేస్తామన్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఉద్యోగులను కనీసం మనుషులుగా కూడా గుర్తించకపోవడం బాధాకరమ న్నారు. ఉద్యోగుల ఉద్యమాలకు ప్రభుత్వం సృష్టిస్తున్న అవాంతరాలను అధిగమించి ఉద్యమాలను విజయవంతం చేసి, ప్రభుత్వం ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోసం వచ్చేంతవరకు ఉద్యోగులందరూ ఐక్యంగా పోరాడాలని చెప్పారు. ఉద్యోగులకు పోరాటాలు కొత్త కాదన్నారు. ఈరోజు ఇక్కడ ఏర్పాటుచేసిన నిరసన కార్యక్ర మాలకు కూడా ప్రభుత్వం ఎన్నో ఆటంకాలను సృష్టించిందన్నారు. అయినప్ప టికీ ఉద్యోగులు చెక్కుచెదరని నమ్మకంతో ఈ కార్యక్రమానికి హాజరు కావడం, ఇదే స్ఫూర్తిని ఈనెల 27న జరగనున్న చలో విజయవాడ కార్యక్రమం ద్వారా ఉద్యో గులు సత్తా ఏమిటో ప్రభుత్వాన్ని చూపాలన్నారు.. రాష్ట్ర ఎన్జీజీవో కార్యనిర్వాహక కార్యదర్శి జగదీష్, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు నక్కా వెంకటే శ్వర్లు, ఏపీ జెఏసి విజయవాడ నగర అధ్యక్షులు సిహెచ్ శ్రీరామ్, జిల్లా కార్య దర్శి ఎండి ఇక్బాల్, ఎస్ టి యు జిల్లా అధ్యక్షులు బిక్షమయ్య, ఏపీ జెఏసి నా యకులు కృష్ణ కిషోర్, ఏపీటీఎఫ్(257) జిల్లా జనరల్ సెక్రటరీ సయ్యద్ కాసిం, ఏపీఎస్ఆర్టీసీ జేఏసీ నాయకులు శ్రీనివాసరాజు, ఏపీ సెక్రటేరియట్ ఎంప్లాయిస్ అసోసియేషన్ మాజీ జనరల్ సెక్రటరీ నాప ప్రసాద్, నాలుగో తర గతి ఉద్యోగుల సంఘం రాష్ట్ర సహాధ్యక్షులు వి ఎస్ సాయిరాం, పెన్షనర్స్ అసో సియేషన్ జిల్లా అధ్యక్షులు దాలి నాయుడు, ఇంటర్మీడియట్ ఎడ్యుకేషన్ అసోసి యేషన్ జిల్లా అధ్యక్షులు సంపూర్ణ రావు, పబ్లిక్ సెక్టార్ ఎంప్లాయిస్ చైర్మన్ ఎ. సాంబశివరావు, పంచాయతీరాజ్ డిప్లమో ఇంజనీర్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి బి.రత్నప్రసాద్ వివిధ శాఖలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు పాల్గొన్నారు.

## శాంసంగ్ గెలాక్సీ ఏ34 5జిపై అద్భుతమైన క్యాష్ బ్యాక్

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలో అతిపెద్ద ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన శాంసంగ్, గెలాక్సీ ఏ34 5జి స్మార్ట్ ఫోన్ పై అద్భుతమైన క్యాష్ బ్యాక్ ఆఫర్ ప్రకటించింది. గెలాక్సీ ఏ 34 5జి శాంసంగ్ యొక్క సిగ్నేచర్ గెలాక్సీ డిజైన్, నైటోగ్రఫీ వంటి ఫ్లాగ్ షిప్ ఫీచర్ తో ప్రీమియం అనుభవాన్ని అందిస్తుంది. తమ శ్రేణిలో అత్యుత్తమమైన ఐపి 67 రేటింగ్, గొరిల్లా గ్లాస్ 5 ప్రొటెక్షన్, 4 ఆండ్రాయిడ్ ఓఎస్ అప్ గ్రేడ్, 5 సెక్యూరిటీ అప్డేట్లతో, గెలాక్సీ ఏ 34 5జి ఆందోళన రహిత వినియోగదారు అనుభవాన్ని అందించడానికి రూపొందించబడింది. ప్రత్యేక ఆఫర్ గా, వినియోగదారులు ఇప్పుడు రూ.3000 తక్షణ తగ్గింపుతో గెలాక్సీ ఏ 34 5జిని కొనుగోలు చేయవచ్చు.

## టాటా ఏఐఏ ప్రచారంలో ప్రముఖ అథ్లెట్ నీరజ్ చోప్రా

**విజయవాడ మేజర్ న్యూస్ :** భారతదేశంలోని ప్రముఖ జీవిత బీమా కంపెనీల్లో ఒకటైన టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ (టాటా ఏఐఏ) తమ కొత్త బ్రాండ్ పొజిషనింగ్ నేపథ్యం, “హర్ వక్త్ కే లియే తైయార్”ని ప్రారంభించింది. ఈ నూతన నేపథ్యం విభిన్న పరిష్కారాల ద్వారా తమ వినియోగదారులతో భాగస్వామ్యం చేయడంపై తమ దృష్టిని ప్రధానంగా వెల్లడి చేస్తుంది. ఈ కొత్త బ్రాండ్‌థీమ్‌ని ఆకర్షణీయంగా అందించడానికి, టాటా ఏఐఏ ఓగిల్వీ ఇండియాతో భాగస్వామ్యం చేసుకుంది. ఈ అసాధారణమైన కథాంశంలో, ప్రముఖ అథ్లెట్ నీరజ్ చోప్రా విభిన్న అవతారాల్లో కనిపించారు. టాటా ఏఐఏ లైఫ్ ఇన్సూరెన్స్ సొల్యూషన్స్‌తో వినియోగదారులు ఇప్పుడు తమ భవిష్యత్తు గురించి ఎలాంటి భయాలు లేవు అని సునిశిత హాస్యంతో వెల్లడించారు.

## రాష్ట్ర భవిష్యత్తుకు మీ తొలి ఓటే అతి కీలకం

### మాజీ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



**నందిగామ, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ :** తెలుగు యువత,టి.ఎన్.ఎస్.ఎఫ్, ఐటీడీపీ ఆధ్వర్యంలో మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం నాడు మాజీ శాసనసభ్యురాలు తంగిరాల సౌమ్య నందిగామ పట్టణ ఆర్ఎస్ గార్డెన్స్‌లో తెలుగు యువత,టి. ఎన్.ఎస్.ఎఫ్,ఐటీడీపీ, స్థానిక తెదేపా నేతలతో కలిసి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సౌమ్య మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్క యువతి,యువకులు తమ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి. ఓటు హక్కు వచ్చిన ప్రతి ఒక్క యువత కూడా తమ భవిష్యత్ నీ కాపాడే నాయకుడు నీ ఎన్నుకోవలసిన బాధ్యత మీపైనే ఉంది. ఈ ఐదేళ్ల కాలంలో యువత ఉపాధి లేక రాష్ట్రంలో నిరుద్యోగం తాండవం ఆడుతుంది. యువత మొత్తం కూడా తమ బాధ్యతను గుర్తుపెట్టుకొని తమ తల రాతను తామే మార్చుకోవాలి. పరిశ్రమలు కంపెనీలు రావాలన్న మన యువత జీవితాలలో వెలుగులు కావాలన్నా మన చంద్రన్న రావాలి అన్నారు. మీ తొలి ఓటుతో వచ్చే ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ జనసేన సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయాలి. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలో ఉన్న టిడిపి నాయకులు, యువత తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** జెఏసి ఆధ్వర్యంలో ఉద్యోగులు వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దర్నా నిర్వహించారు. రాష్ట్ర జె.ఎ.సి పిలుపు మేరకు ఉద్యోగ, ఉపాధి కార్మిక సంఘాల ఆద్వర్యంలో శనివారం తహాశీల్దార్ కార్యాలయం వద్ద ఉద్యోగ సంఘాలు వారి సమస్యలను పరిష్కరించాలని కోరుతూ దర్నా చేశారు. బకాయిలు, డిఎ ఎరియర్స్, సరెండర్ లీవ్స్, పి.ఎ.ఐ.ఆర్, ప్రకటించాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర జెఏసి పిలుపు మేరకు ఈ నెల 14 నుండి 27 వ తేది వరకు నిరసన తెలియచేసే కార్యక్రమంలో భాగంగా దర్నా నిర్వహించారు. ప్రభుత్వం దిగి రాకపోతే నిరావదిక దీక్షలు కొనసాగుతాయని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బి కనకారావు అన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ సంఘాల నేతలు అబ్దుల్ హజీజ్, సురేష్, రేపల్లె అనురాధ, పద్మలతో పాటు పెద్ద ఎత్తున నేతలు పాల్గొని నిరసన తెలియచేసి పలు డిమాండ్‌లతో కూడి వినతి పత్రాన్ని ఎం.ఆర్.ఓ కి అందచేశారు.



## వాలంటీర్ల వ్యవస్థ అంటే చంద్రబాబుకు కడుపుమంట

**నందిగామ, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ :** గ్రామ సచివాలయాలు వాలంటీర్ వ్యవస్థ అంటే చంద్రబాబు నాయుడుకు కడుపుమంట అని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. మండలం లోని కొండూరు గ్రామలో జరిగిన కార్యక్రమంలో నందిగామ మండలం ఎటుపట్టు గ్రామాల వాలంటీర్ల వందన కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వవిప్ శాసనసభ్యులు సామినేని ఉదయభాను నిర్వహించారు. అనంతరం సేవా వజ్ర అవార్డు పొందిన వాలంటీర్ ను అభినందించారు.ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ప్రజలకు, ప్రజా ప్రభుత్వానికి మధ్య వారధులు, సంక్షేమ సారథులు వాలంటీర్లు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వరుసగా నాలుగో ఏడాది వాలంటీర్లకు అభినందన పురస్కారాల ప్రధాన కార్యక్రమం చేపట్టడం సంతోషంగా ఉందన్నారు. కులం, మతం, వర్గం, రాజకీయపార్టీలు చూడకుండా అర్హత మాత్రమే ప్రమాణంగా తీసుకుని పథకాలు అమల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు అని చెప్పారు. గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల అరాచకాలు, వివక్ష, లంచాలు చూశాం అని మన అందరి ప్రభుత్వం తీసుకు వచ్చిన తులసిమొక్కల్లాంటి వ్యవస్థే వాలంటీర్ల వ్యవస్థ అని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కొమ్మినేని రవిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వార్షికోత్సవాలు



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం మండలం పెదకరగ్రహారం వెంచేసిన నరసింహ స్వామి వారి వేడుకలలో భాగంగా శనివారం డిప్యూటీ మేయర్ దంపతులు శీలం భారతీ, బాబ్జి పీటల పై కూర్చొని పూజలు నిర్వహించారు. భాస్కర శర్మ నగరపాలక సంస్థ డిప్యూటీ మేయర్ దంపతులచే గణపతి పూజ, పంచగవ్యం, గోపూజ, అంకురారోపన పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ అధ్యక్షుడు బొర్రా నటేష్ బాబు పట్టు వస్త్రాలు సమర్పించారు. పూర్ణాహుతి హోమానికి భక్తులకు ఆలయంలో అన్ని ఎర్పాట్లు చేశారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మట్ట నాగరాజు, కట్ట పాండురంగా రావు, పరసా మహాలక్ష్మి, పరసా నిరీక్షణ రావు, నూకల రాధాకృష్ణ, యక్కల కోటేశ్వరరావు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## దిగ్విజయంగా 32వ వారం పూర్తి చేస్తున్న అన్నదానం



**అవనిగడ్డ మేజర్ న్యూస్ :** 32 వ వారం అన్నసంతర్పణ కార్యక్రమం ముగిసింది. ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మను ఆదర్శంగా తీసుకుని జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు ప్రతి శనివారం వంతెన సెంటర్‌లోని పెట్రోల్ బంక్ వద్ద గరికిపాటి రామ్, వివేక్, మిత్ర బృందం ఆద్వర్యంలో అన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహిస్తున్నారు. అన్నసంతర్పణ కార్యక్రమంలో భాగంగా మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషబాబు ఆర్థిక సాయంతో గరికిపాటి రామ్ వివేక్‌ల ఆద్వర్యంలో అన్నసంతర్పణ నిర్వహించగా 250 మంది నిరుపేదలు అన్నసంతర్పణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.పి.టి.సి బొప్పన బాబు, తోట ఆంజనేయులు, గుడివాక రామాంజనేయులు, మాదివాడ కుటుంబరావు, తుంగల నరేష్‌లతో పాటు పలువురు జనసైనికులు వారి సేవలందించారు.

# ప్రోటోకాల్ ఏర్పాట్లు లోటుపాట్లు లేకుండా సజావుగా చేయాలి

### జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు



**మచిలీపట్నం/గుడివాడ, మేజర్‌న్యూస్ :** ఈనెల 18న రాష్ట్ర గవర్నర్ పర్యటన సందర్భంగా ప్రోటోకాల్ ఏర్పాట్లు ఎలాంటి లోటుపాట్లు లేకుండా సజావుగా చేయా లని జిల్లా కలెక్టర్ పి రాజా బాబు అధికారులను ఆదేశించారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు, జిల్లా అధికారులు, క్షేత్రాధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి గవర్నర్ పర్యటన ఏర్పాట్లు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్ల స్థలాల రిజి స్ట్రేషన్, ఎన్నికలు తదితర అంశాలపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన ఆదివారం రాష్ట్ర గవర్నర్ ఎస్ అబ్దుల్ నజీర్ గుడ్లవల్లేరు ఎస్సార్ ఇంజనీరింగ్ కళాశాలలో జరిగే సిల్వర్ జూబ్లీ వేడుకలలో పాల్గొంటున్నారన్నారు. వారు ఉదయం 9-45 గంటలకు విజయవాడ రాజభవన్ నుండి రోడ్డు మార్గాన్ని బయలుదేరి 11:15 కు గంటలకు గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కళాశాల చేరుకొని సిల్వర్ జూబ్లీ వేడుకలలో పాల్గొంటారన్నారు. అనంతరం 12.25 గంటలకు ఇంజనీరింగ్ కళాశాల నుండి బయలుదేరి విజయవాడ రాజభవన్ కు వెళ్తారన్నారు. రాష్ట్ర గవర్నర్ పర్యటించే జాతీయ రహదారి మార్గంలో ఎలాంటి ఇబ్బంది లేకుండా కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని, గవర్నర్ పర్యటించే ప్రాంతాల్లో చెత్తాచెదారాలు లేకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలన్నారు. అత్యవసర వైద్యం కోసం కావలసిన మందులు, అంబులెన్స్, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అగ్నిమాపక యంత్రాలు అందుబాటులో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. విద్యుత్ సరఫరాకు ఎలాంటి అంతరాయం కలగకుండా ఏర్పాట్లు పర్యవేక్షించాలన్నారు. జిల్లాలో లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ లు ఇప్పటివరకు సరాసరి 70 శాతం పూర్తయిందని మిగిలింది వచ్చే రెండు రోజుల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ పూర్తి చేయాలన్నారు. త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి పేదలకు ఇళ్లస్థలాలు పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమం చేపడుతున్నందున చాలా ముఖ్యమైన కార్యక్రమంగా పరిగణించాలన్నారు. జడ్పీ సీఈవో, రిజిస్ట్రార్, సబ్ రిజిస్టార్లు, ఆర్డీవోలు, తహసిల్దారులు, ఎంపీడీవోలు, డిఎల్‌డివో లు ప్రత్యేక దృష్టి సారించి ఇంకా ఏ గ్రామంలో సరిగా రిజిస్ట్రేషన్లు జరగలేదో గుర్తించి రెండు గంటలకు ఓసారి నిరంతరం పర్యవేక్షించి రిజిస్ట్రేషన్లు వేగవంతం చేసి నిర్ణీత లక్ష్యాలను రెండు రోజుల్లో పూర్తి చేసేలా చూడాలన్నారు. ఓటర్ల జాబితాకు సంబంధించి ఫారం 6, 7, 8 క్లేయిములను అన్ని విధాల విచారించి సత్వరమే పరిష్కరించాలన్నారు. ఈ టెలికాన్ఫరెన్స్లో ఆర్డీవోలు తహసిల్దార్లు ఎంపీడీవోలు మున్సిపల్ కమిషనర్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## పోలింగ్ స్టేషన్లను పరిశీలించిన కమిషనర్ హేమమాలిని



**నందిగామ, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:** పురపాలక సంఘ పరిధిలో అన్ని పోలింగ్ స్టేషన్ లను ఏఈఆర్ఓ మునిసిపల్ కమిషనర్ కె.హేమ మాలిని తనిఖీ చేశారు. రాబోవు సాధారణ ఎన్నికల నేపధ్యంలో పట్టణ పరిధిలోని అన్ని పోలింగ్ బూత్‌లను అందులోని సదుపాయాలను పరిశీలించారు. అన్ని పోలింగ్ బూత్ లలో కావాల్సిన సదుపాయాలను ఏర్పాటు చేయవలసినదిగా సంబందిత అధికారులను ఆదేశించారు. బూత్ లెవల్ అధికారులు అందరు తమ తమ విధులను అవక తవకలు లేకుండా సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమములో మున్సిపల్ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఫణి శ్రీనివాసరావు, టౌన్ ప్లానింగ్ అధికారి ప్రసాద్,బూత్ స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## వెల్ఫేర్ అసిస్టెంట్ మహేష్ సస్పెన్షన్



**మొవ్వ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మొవ్వ సచివాలయం-1లో వెల్ఫేర్ అసిస్టెంట్ గా విధులు నిర్వహిస్తున్న అవనిగడ్డ బద్రి మహేష్ ను కృష్ణా జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. బూత్ లెవల్ ఆఫీసర్ (బి. ఎల్. ఓ) గా మహేష్ విధి నిర్వహణలో అలసత్వం వహించి ఓటర్ల జాబితాలో చనిపోయిన వ్యక్తుల పేర్లను తొలగించడంలో విఫలం కావడంతో గత తహసిల్దార్ జిల్లా కలెక్టర్కు ఇచ్చిన నివేదిక ఆధారంగా మహేష్ ను కలెక్టర్ సస్పెండ్ చేసినట్లు ఎంపీడీవో జి. చంద్రశేఖర్ తెలిపారు. జిల్లా కలెక్టర్ జారీ చేసిన సస్పెన్షన్ ఉత్తర్వులను సైతం మహేష్ తీసుకోకుండా విధులకు గైరహాజరవ్వడంతో సస్పెన్షన్ ఉత్తర్వులను మహేష్ ఉంటున్న వసతి గృహ గోడకు అంటించినట్లు ఎం డి ఓ తెలిపారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన జన సైనికుడికి పరామర్శ



**కృత్తివెన్ను మేజర్ న్యూస్ :** కృత్తివెన్ను మండలం జనసేన పార్టీ క్రియాశీలక సభ్యులు దాసరి ఆదినారాయణ గత మూడు రోజుల క్రితం రోడ్డు ప్రమాదానికి గురి అవటంతో జన సైనికుల ద్వారా విషయం తెలుసుకుని ఆయన పరామర్శించామని పార్టీ తరపు అండగా ఉంటామని నియోజవర్గ జనసేన పార్టీ నాయకులు ఏపీ జనసేన ఎన్నికల కో కన్వీనర్ దాసరి సత్యనారాయణ తెలిపారు. ఈ మేరకు ఆదినారాయణ ఇంటి వద్దకు వెళ్లి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ ఆదినారాయణ త్వరగా కోలుకుని జనసేన పార్టీ కార్యక్రమాలలో చురుగ్గా పాల్గొనాలని ఆశిస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో కృత్తివెన్ను మండల అధ్యక్షులు పాశం నాగమల్లేశ్వరరావు, బంటుమిల్లి మండలం కార్యదర్శి సుబ్బు, బంటుమిల్లి మండల ప్రధాన కార్యదర్శి చిటికనేని రవితేజ, పెడన టౌన్ జనసేన నాయకులు కోనపురెడ్డి రంగయ్య, జనసైనికులు ఉన్నారు.



### ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించే విషయంలో

## రవీంద్ర భారతి ముందంజ

**గుడివాడ, మేజర్ న్యూస్:** ఉన్నత విలువలతో కూడిన విద్యను అందించే విషయంలో రవీంద్ర భారతి ముందువరుసలో ఉందని ప్రభుత్వ వైద్యశాల కమిటీ చైర్మన్ నారాయణ రెడ్డి పేర్కొన్నారు. పట్టణంలోని రవీంద్ర భారతి పాటశాలలో శనివారం సైన్స్ ఎక్స్పో ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాస్పిటల్ చైర్మన్ నారాయణ రెడ్డితో పాటు, 1టౌన్ సీఐ ఇంద్ర శ్రీనివాస్, అర్క హాస్పిటల్ వైద్యులు అజయ్, శ్రీకాంత్ తదితరులు హాజరయ్యారు. నారాయణ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు ఈ వయసులో ఎంతో టాలెంట్ కలిగి ఉన్నారన్నారు. సీఐ ఇంద్ర శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగున్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు ఇలాంటి సైన్స్ ఎక్స్పోలు ఎంతో దోహద పడతాయన్నారు. మెరిట్ విద్యను అందించేందుకు ప్రిన్సిపల్, సిబ్బంది కృషిని వక్తలు కొనియాడారు. విద్యార్థులు తయారుచేసి, ప్రదర్శించిన సైన్స్ ఉపకరణలను తిలకించి విద్యా ర్థుల సృజనను అభినందించారు. ఈ కార్యక్రమంలో జీఎం శివారెడ్డి, ఏజీఎం కేశవ రాజు, ప్రిన్సిపల్ ప్రియాంక, సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బడుగు బలహీన వర్గాల రాజ్యాధికారమే అంతిమ లక్ష్యం



**నందిగామ, జనవరి 17, మేజర్ న్యూస్:** ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల, బడుగు బలహీన వర్గాలకు రాజ్యాధికారం సాధించడమే అంతిమ లక్ష్యము అని తెలుగు రాజ్యాధికార సమితి పార్టీ అధ్యక్షులు జైభీమ్ శ్రీనివాస్ అన్నారు. శనివారం పత్రిక ప్రకటన ద్వారా తెలుపుతూ ఆంధ్రప్రదేశ్ రిజిస్టర్ రాజకీయ పార్టీల జేఏసీ ఆధ్వర్యంలో వచ్చే ఎలక్షన్లలో బహుజనులకు మన ఎస్సీలకు, మన ఎస్టీలకు, మా మైనార్టీలకు, మన బీసీలకు రాజ్యాధికారం కావాలి సాధించుకోవాలి అన్నారు.విజయవాడలోని తుమ్మలపల్లి కళాక్షేత్రం అంబేద్కర్ బొమ్మ నుండి పిడబ్ల్యు గ్రౌండ్లో ఉన్న 125 అడుగులు అంబేద్కర్ భవనం వరకు ర్యాలీ నిర్వహించినట్లు తెలిపారు.ఈ ర్యాలీలో ఆంధ్రప్రదేశ్ లో ఉన్న వివిధ రకాల రిజిస్టర్ అయిన రాజకీయ పార్టీలు పాల్గొన్నారు.ఈ కార్యక్రమం తెలుగు రాజ్యాధికా సమితి పార్టీ ప్రధాన కార్యదర్శి మచిలీపట్నం ఎంపీ అభ్యర్థి, మంగళగిరి ఎమ్మెల్యే అభ్యర్థి అయిన జల్లి అనిల్ కుమార్, పెనమలూరు ఎమ్మెల్యే అభ్యర్థి మరీదు శశిధర్, విజయవాడ సెంట్రల్ ఎమ్మెల్యే అభ్యర్థి వినయ్ కుమార్,పామర్రు ఎమ్మెల్యే అభ్యర్థి చింతమాల నవీన్ అంబేద్కర్, రాజేష్ పాల్గొన్నారు.

# ఏపీ జెఏసి ఆధ్వర్యంలో ధర్నా ర్యాలీ



పొన్నూరు మేజర్ న్యూస్ : ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక మరియు పెన్షనర్ల సంఘాల ఐక్య కార్యాచరణ సమితి( ఏపీజేఏసీ ) తాలూకా యూనిట్ పొన్నూరు వారి ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దారు కార్యాలయం ఎదుట ధర్నా, మరియు ర్యాలీ కార్యక్రమం శనివారం జరిగింది . ఈకార్యక్రమంలో జేఏసీ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 15 లక్షల మంది ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు పెన్షనర్లు, కాంట్రాక్, ఔట్సోర్సింగ్ ఎన్.ఎం.ఆర్. డైలీ ఫుల్ టైమ్ వర్కర్స్ పనిచేస్తున్నారని,ప్రతి ఉద్యోగికి ఆర్థిక మరియు ఆర్థికేతర సమస్యలు ఉన్నాయన్నారు. 12వ పి.ఆర్.సి. కమీషన్ వేసినప్పటికీ నేటికి ఏ మాత్రం ప్రగతి లేదని వారు వాపోయారు. సంఘాలతో చర్చించి, జిల్లాల పర్యటనలు, ఉద్యోగుల నుండి సమాచారాన్ని సేకరించి అధ్యయనం చేసి ప్రభుత్వానికి నివేదికను సమర్పిం చుటకు చాలా గడువు కావాల్సి వుంటుందని, గత సంవత్సరం జూలై 1 నుండి 12వ పి.ఆర్.సి. అమలు కావలసి ఉండగా ఇప్పటి వరకు అమలు కు నోచుకోలేదన్నారు. విపరీతంగా ధరలు పెరిగినందున తక్షణమే మధ్యంతర భృతి (0.05) 30% తక్షణమే ఉద్యోగులకు అందజేయాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉద్యోగులు తమ పి.యఫ్., ఎ.పి.జి.యల్.ఐ. లోన్స్, పార్ట్ ఫైనల్స్ దరఖాస్తు చేసుకున్నా నెలల తరబడి పెండింగ్ ఉన్నాయని,సరెండర్ లీవ్ అయినా క్యాష్మెంటు, మెడికల్ రీయంబర్స్మెంటు, 11వ పి.ఆర్సి, డి. ఎ బకాయిలు ఉద్యోగుల టి.ఎ %డ% డి.ఎ బకాయిలు సంవత్సరాల తరబడి పెండిం గులో ఉన్నాయని వారు వాపోయారు. తక్షణమే ఇరవై ఐదు వేల కోట్ల రూపాయల బకాయిలను చెల్లించాలని వారు డిమాండ్ చేశారు .అనేకసార్లు ప్రజా ప్రతినిధులు, ఎ.పి. సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశాలు, గ్రూప్ ఆఫ్ మినిస్టర్స్ సమావేశాల్లో ప్రభుత్వ దృష్టికి తీసుకొని వెళ్ళినప్పటికీ ఫలితం మాత్రం శూన్యమన్నారు .కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించే విషయం లోనూ నేటికీ ఒక స్పష్టత రాలేదని వారు వాపోయారు. ఉద్యోగ నియమకమైన వారందరినీ క్రమబద్ధీకరించాలని, డిపార్ట్మెంట్ వారీగా ఉన్న సమస్యలు అధికంగా ఉన్నాయి. రాష్ట్రంలోని ఉద్యోగ ఉపాధ్యాయ కార్మిక పెన్షనర్ల ఉమ్మడి సమస్యల పరిష్కారం కోసం తాలూకా కేంద్రంలో 200 మందితో నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేయడం జరిగిందన్నారు. భవిష్యత్తు ఆందోళన కార్యక్రమాలు తీవ్రతరం కాకుండా పై సమస్యలను పరిష్కరించాలని, మధ్యంతర భృతి (ఐ.ఆర్) 30% తక్షణమే ప్రకటించి అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. జేఏసీ నాయకులు ఏపీజేఏసీ అధ్యక్షులు ఎన్. శ్రీనివాసరావు, కార్యదర్శి జి. శ్రీనివాసరావు, పెన్షనర్ల జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. ప్రసాదరావు ,పొన్నూరు పెన్షనర్ల ఉపాధ్యక్షులు. ఎన్. శివప్రసాద్ ఎఐటియుసి అధ్యక్షులు ఆరేటి. రామారావు. ఆంధ్ర ప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ ( ఏ పి టి ఎఫ్ )మండల అధ్యక్షులు ఎం. ఎం. ఖుద్దుస్ , ప్రధాన కార్యదర్శి .ఎం వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు షేక్. బద్రుద్దీన్, వై. వెంకటేశ్వరరావు షేక్.హబీబ్ , వెంకటరత్నం , సిహెచ్.వెంకటేశ్వర్లు ,రాజేంద్ర, మరియు ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి సయ్యద్ చాంద్ బాషా తదితరులు పాల్గొన్నారు.

# వైయస్సార్ పార్టీలో చేరిన తెదేపా నాయకులు



పొన్నూరు మేజర్ న్యూస్ : మండల పరిధిలోని గోళ్ళమూడి పాడు గ్రామానికి చెందిన పలువురు బిసి నాయకులు శనివారం స్థానిక వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య సమక్షంలో వైఎస్ఆర్సిపి పార్టీలో చేరారు. వారిని కిలారి వెంకట రోశయ్య పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కిలారి మాట్లాడుతూ అభివృద్ధియే తారక మంత్రం గా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో బీసీలకు సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. గోళ్లమూడి పాడు గ్రామం టిడిపి పార్టీ నుండి బీసీ నాయకులు ఖగ్గా వెంకటేశ్వరరావు (డీలర్ ) నాయకత్వంలో పది కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పించుకొని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరిగింది 2024 ఎలక్షన్లో పూర్తి మెజారిటీతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ భారీ విజయానికి మేము భాగస్వాములు అవుతామని వాగ్దానం చేస్తూ జై జగన్. జై కిలారి అనే నినాదాలు అందించిన గోళ్లమూడిపాడు బీసీ నాయకులు. ఈరోజు ఉదయం పొన్నూరు పట్టణ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు పొన్నూరు రూరల్ గోళ్లమూడి పాడు గ్రామ బిసి నాయకులు ఖగ్గా వెంకటేశ్వరావు గారి నాయకత్వం లో బీసీ గ్రామవాసులు పది కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అవలంబిస్తున్న నవరత్న కార్యక్రమాలను అమలు చేయడం ద్వారా బీసీలకు న్యాయం జరుగుతుందని వారు పేర్కొన్నారు. గతంలో పొన్నూరు టిడిపి ప్రభుత్వం ధూళిపాళ్ల నరేంద్ర నాయకత్వం లో బీసీలమైన మమ్మల్ని పూర్తిగా వాడుకొని కేవలం ఓటు బ్యాంకు గానే చూశారని ఇప్పటికీ అదే నియంతృత్వ పోకడలతో పెత్తందారి వ్యవస్థను కొనసాగిస్తూ మా బీసీలను దగ్గర కూడా రానిచ్చే పరిస్థితి లేదన్నారు. రహస్య ఒప్పందాలతో స్వార్థపూరితముతో ప్రజల సంక్షేమాలను మరచి కనీస ఓట్లు కూడా లేని బీసీ నాయకులు అని గొప్పలు చెప్పుకొనే బ్రోకర్ నాయకులుకు పసుపు కండువాలు కప్పి పార్టీలో చేరికలు అంటూ రోజు కొక క్రొత్త నాటకాలకు తెరదీసిన టిడిపిని చూసి హాస్యాస్పదంగా ఉందన్న గోళ్ల మూడిపాడు గ్రామ వాసులు పేర్కొన్నారు .మన ముఖ్యమం త్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి సుపరిపాలనలో పొన్నూరు నియోజకవర్గంలో కిలారి వెంకట రోశయ్య సారథ్యంలో ఎస్సీ, బీసీ మరియు మైనారిటీ వర్గాలకు న్యాయం చేస్తూ వివిధ సంక్షేమ పథకాలతో వారి వారి కుటుంబాలకు అభివృద్ధితో చేయూత అందిస్తూ అందరి కళ్ళల్లో ఆనందాలు చూస్తున్న ఏకైక ప్రభుత్వం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అని మాట్లాడిన బీసీ నాయకులు. గోళ్లమూడి పాడు గ్రామము నుండి ఖగ్గా వెంకటేశ్వరరావు ,ఖగ్గా గోపి, ఖగ్గా కళ్యాణ్ ,ఓగిబోయిన నాగరాజు ,ఖగ్గా శ్రీహరి, ఖగ్గా వెంకయ్య చౌదరి ,ఖగ్గా రాములు, ఖగ్గా బాలకృష్ణ, వేల్పూరి రామకోటే శ్వరావు, వేల్పూరి వెంకయ్య, సాంబశివయ్య లతోపాటు పొన్నూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు రుద్రపాటి ఆదిశేషులు , పట్టణ అధ్యక్షులు షేక్ మహమ్మద్ , మునిపల్లె పిఎసిఎస్ సొసైటీ అధ్యక్షులు, పార్టీ నాయకులు కోట శ్రీనివాసరావు ,రాష్ట్ర ఇరిగేషన్ శాఖ డైరెక్టర్ దాసరి నారాయణరావు, ఏఎంసి చైర్మన్ ఆకుల వెంకటేశ్వరరావు , జిల్లా వ్యవసాయ శాఖ సలహా మండలి డైరెక్టర్ బొద్దులూరి రంగారావు , పట్టణ బీసీ నాయకులు కొల్లేరు శ్రీనివాసరావు ,పొన్నూరు రూరల్ జేఏసీ కన్వీనర్ భవనం వంశీ రెడ్డి , పట్టణ జేఏసీ కన్వీనర్ అమీరినేని సాంబశివరావు , గూడవల్లి గంగాధర్, ములుకుదుటి రఘురామ విద్యాసాగర్, వట్టిప్రోలు రంగారావు, దేవరకొండ గోపి, తలతోటి యేసుమనిమ్మ తదితర గ్రామ నాయకులు, సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

# వివిఐటిలో " వైర్ లెస్ నెట్వర్క్స" పై సదస్సు




పెదకాకాని మేజర్ న్యూస్ : వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ మరియు ఐఈటిఈ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో త్వరిత వేగంగా వైర్లెస్ నెట్ వర్క్స్ సేవలు అందించడం పై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా స్వీడన్ కు చెందిన ఎరిక్సన్ సంస్థ రీసర్చ్ మరియు డవలపర్ గుంటుపల్లి లక్ష్మీకాంత్ హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీకాంత్ విద్యార్థులకు సమాచారలోపాలు మరియు కమ్యునికేషన్ ప్రాముఖ్యతను వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా సమాచార రంగం విస్తృతంగా వ్యాప్తి చెందుతుందనీ దానికి తగినట్లుగా నెట్వర్క్ సమాచారం త్వరితగతిన అందించేలా వేగవంతంగా కావాలని అన్నారు. సెల్యులర్ కమ్యూనికేషన్స్ జెనరేషన్స్ మధ్య వ్యత్యాసాన్ని తెలియజేశారు. కమ్యునికేషన్స్ నందు ఎక్కువగా జరిగే కాల్ డ్రాప్స్, ట్రాఫిక్ కంట్రోల్, అలాగే కమ్యునికేషన్స్ మధ్య జాప్యం ఏవిధంగా జరుగుతుందో వివరించారు.

# పొన్నూరు తాసిల్దార్ ను కలిసిన ఏపీటీఎఫ్ నాయకులు




పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు తహసిల్దార్ గా నూతనంగా బాధ్యతలు చేపట్టిన సూర్యనారాయణ సింగ్ ను పొన్నూరు ఏపీటీఎఫ్ నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువ పూలమాలలతో ఘనంగా సత్కరించారు. తాసిల్దారు ను కలిసిన వారిలో ఏపీటీఎఫ్ మండల అధ్యక్షులు ఎం ఎం ఖుద్దూస్, ప్రధాన కార్యదర్శి మల్లంపాటి వెంకటేశ్వర్లు, జి శివరామకృష్ణ, షేక్ బద్రుద్దీన్, షేక్ హబీబ్ ,సిహెచ్ వెంకటేశ్వర్లు, వెంకటరత్నం ,వై వెంకటేశ్వరరావు సయ్యద్ చాంద్ భాషా తదితరులు ఉన్నారు.

# జి బి సి రోడ్డు విస్తరణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే కిలారి



పొన్నూరు మేజర్ న్యూస్ : పొన్నూరు లో అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా పొన్నూరు టౌన్ లో రోడ్ వైడనింగ్ , డ్రైనేజీ పనుల త్వరగా పనులును పూర్తి చేయాలని ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య అధికారుల ఆదేశించారు. రోడ్డు విస్తరణ పనులను శనివారం అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు పనులు పర్యవేక్షిస్తూ అధికారులకు దిశ దశ నిర్దేశం చేశారు. నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రోడ్డు విస్తరణ పనులను దొరికిన పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులతో పాటు వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 2న ప్రత్యామ్నాయ సంస్కృతి మేళ



గుంటూరు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ ఆధ్వర్యంలో మార్చి రెండవ తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుంచి గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ప్రత్యామ్నాయ సంస్కృతి మేళ జరగనున్నట్లు కార్యక్రమ కన్వీనర్, భీమ్సేన్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపు నీలాంబరం,ఆహ్వాన సంఘం కార్యదర్శి, భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ తెలిపారు. శనివారం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం ప్రాంగణంలో కార్యక్రమం వివరాలను వెల్లడిస్తూ పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లౌకిక వాదాన్ని ప్రజాస్వామ్యాన్ని సమర్థించే అన్ని ప్రజాసంఘాల అన్ని రాజకీయ పార్టీలతో సంస్కృతి మేళ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ముఖ్యఅతిథిగా అభినవ అంబేద్కర్ మహాకవి సామాజిక రాజకీయ దార్ సనికలు డాక్టర్ కత్తి పద్మారావు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జీవిత చరిత్ర మూడవ భాగం పుస్తకావిష్కరణ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గంటా ప్రభుదాసు,నాదెండ్ల బ్రహ్మయ్య,పిల్లి విద్యాసాగర్, జూపూడి శ్రీనివాసరావు,కైలా జయసుధ,ఉగ్గం సాంబశివరావు,చిన్నం దేవిడ్ విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.

## నిస్వార్థానికి నిలువుటద్దం వీరాస్వామి : ఆలపాటి



తెనాలిరూరల్,మేజర్ న్యూస్: దళితవాడ అభివృద్ధికి ఎంతోపాటు పడ్డాడని నిస్వార్థానికి నిలువుటద్దం వీరాస్వామీ అని మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. రూరల్ మండలం కొలకలూరు గ్రామ మాజీ ఉప సర్పంచ్ సుద్దపల్లి వీరాస్వామీ మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మాజీమంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ శనివారం నివాళు లర్పించి కుటుంబ సభ్యులు డాక్టర్ సుద్దపల్లి సురేంద్రనాధ్,కోటేశ్వరమ్మతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉప సర్పంచ్ గా గ్రామానికి ఎనలేని కృషి చేశారని,అభివృద్ధికి నిలువుటద్దం వీరాస్వామి అని అన్నారు. ఆయన వెంట పంది నారాయణ,ధూళ్ల నరేంద్ర,ముసలయ్య,ఉన్నం జానుబాబు, గాజులవర్తి కోటేశ్వరి, కొండలు, తోట లక్ష్మయ్య,సుద్దపల్లి కిరణ్, సుద్దపల్లి రాజేష్,సుద్దపల్లి జార్జి,అనిత,ఆరంబాక నాగేశ్వరరావు, ఉన్నారు.

## వైసిపి పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయాలి: నేరెళ్ళ




గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: వైసీపీ నియంతృత్వ ధోరణిపై ప్రజల్లో సైతం అగ్రహజ్వాలాలు పెల్లుబికుతున్నాయని, వైసీపీ ప్రజా కంఠక పాలన నుంచి రాష్ట్రాన్ని విముక్తి చేయటమే అందరి లక్ష్యం కావాలని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ అన్నారు. జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా 55 డివిజన్ అధ్యక్షుడు కొనిదేటి కిషోర్ ఆధ్వర్యంలో డొంకరోడ్డు పరిసర ప్రాంతాల్లో ఆయన పర్యటించారు. ప్రజలతో ముఖాముఖి అయ్యారు. స్థానిక సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ స్థానిక శాసనసభ్యుడు ముస్తఫాకి పదేళ్లు శాసనసభ్యుడిగా అధికారం ఇచ్చినా కనీస మౌళిక సదుపాయాలు కల్పించలేకపోయాడని విమర్శించారు. కనీసం ప్రజలకి తాగేందుకు రక్షిత మంచినీరు కూడా ఇవ్వలేని దుస్థితిలో ఉన్నారని దుయ్యబట్టారు. డయేరియాతో ఇప్పటివరకు ముగ్గురు మృత్యువాత పడితే ముస్తఫా ఎక్కడ దాక్కున్నాడని మండిపడ్డారు. రకరకాల డ్రామాలాడుతూ నటనలో కమల్ హాసన్ ని మించిపోయాడని ఎద్దేవా చేశారు. ఎన్నికలు అతి సమీపంలోనే ఉన్నాయని ప్రజలెవరూ కూడా ఏమరుపాటుగా ఉండొద్దన్నారు. మూడు నెలల్లో రాష్ట్రంలో రాజకీయంగా పెనుమార్పులు రానున్నాయని. మంచి పాలకులను ఎన్నుకోవాలని ప్రజల్ని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల హరి, టిడిపి నాయకులు సొపతి రత్నం, టిడిపి డివిజన్ ప్రెసిడెంట్ నవీన్, ఉప్పుటూరి వెంకట్, పట్టణ ఉపాధ్యక్షులు చింతా రేణుకా రాజు, కార్పొరేటర్లు దాసరి లక్ష్మి దుర్గ, యర్రంశెట్టి పద్మావతి , గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు బిట్రగుంట మల్లికా, బందెల నవీన్ బాబు, స్థానిక డివిజన్ అధ్యక్షులు కొడిదెటి కిషోర్, కార్మిక నాయకుడు సోమి ఉదయ్, నగర ప్రధాన కార్యదర్శులు సూరిశెట్టి ఉదయ్, యద్ల నాగమల్లేశ్వరరావు ,పావులూరి కోటేశ్వరరావు, తిరుమలశెట్టి కిట్టు,నగర కార్యదర్శి కలగంటి త్రిపురా కుమార్, జలగం మల్లేశ్వరి, 3వ డివిజన్ అధ్యక్షులు మాదాసు శేఖర్, 8వ డివిజన్ అధ్యక్షులు జడ సురేష్, గడదాసు అరుణ, పాకనాటి రమాదేవి, శ్రీపతి భూషయ్య, మహంకాళి శ్రీనివాస్ రావు, నాదెండ్ల రాము, మెహబూబ్ బాషా, 51వ డివిజన్ అధ్యక్షులు గాజుల రమేష్, 9వ డివిజన్ అధ్యక్షులు గట్టు శ్రీకాంత్, 44వ డివిజన్ అధ్యక్షులు పవన్ వెంకి, 4వ డివిజన్ ప్రెసిడెంట్ శాంతి కుమార్, 56వ డివిజన్ ప్రెసిడెంట్ పులిగడ్డ నాగేశ్వరరావు, జనసైనికులు, వీరమహిళలు, తదితరులు పాల్గొన్నారు

## మండలంలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ



దుగ్గిరాల, మేజర్ న్యూస్ : దుగ్గిరాల మండల పరిధిలోని లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ముగ్గురికి శనివారం చెక్కులను పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు మురుగుడు హనుమంతరావు వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి గంజి చిరంజీవి హాజరై ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి అందజేసి కుటుంబాలకు భరోసా కల్పించారు. అనారోగ్య సమస్యలతో ముఖ్యమంత్రి సహాయనిధి సాయం కోసం దరఖాస్తు చేసుకున్న ముగ్గురికి లక్ష 65,000 చెక్కులను అందజేశారు. మండల పరిధిలోని మం చికల పూడికి చెందిన. నరిశెట్టి. రంగా రావుకు అరవై వేల రూపాయలు, పేరు గల పూడి కి చెందిన నల్లగొర్ల శంకర్ రావుకు 65,000 వేలు,, రేవేంద్రపాడు కు చెందిన షేక్ రుక్షాన కు స్థానిక నాయకులతో కలిసి వెళ్లి చెక్కు లను అందజేసి యోగక్షేమాలు అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా దుగ్గిరాల వైసిపి మం డల పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్సీ హనుమం తరావు మాట్లాడుతూ ఆరోగ్య శ్రీ కింద పేదలకి సీఎం సహాయనిది అందించడం జరిగిం దన్నారు. రాష్ట్రంలో పేదలకి ముఖ్యమంత్రి అన్ని విధాల అండగా నిలుస్తున్నారన్నారు .పేదల సంక్షేమం కోసం పనిచేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి ప్రజలు మద్దతుగా నిలవాలన్నారు .వైకాపా నియోజకవర్గ ఇన్చార్జి గంజి చిరంజీవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పేదల పాలిట దేవుడు అన్నారు. అత్యవసర పరిస్థితిలో అండగా నిలుస్తూ ముఖ్య మంత్రి సహాయ నిధి కింద. చెక్కులను అందివ్వడం గొప్ప విశేషం అన్నారు. టిడిపి నాయకులు చిల్లర దొంగలు అంటూ మాట్లాడడంతో ప్రజలు అసహ్యించుకుంటున్నారన్నారు. అబద్ధాల ప్రచారాన్ని ప్రజలు నమ్మరని ,అలాంటి అబద్ధాలు తెలుగుదేశం పార్టీ నాయకులు పైనే వస్తాయని. అన్నారు. ఆరోపణలు చేసే ముందు వారు చేసే అవినీతిని గ్రహించుకుని మాట్లాడితే మంచిదని చిరంజీవి అన్నారు . 15 సంవత్సరాల కాలంలో పేదలు కనిపించలేదని ఇప్పుడు మళ్లీ ఏదో పేదలకు చేస్తామని చెప్పడాన్ని ప్రజలు నమ్మే స్థితిలో లేరన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు వైసిపి పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి ఉచిత మినరల్ వాటర్ అందిస్తాం : మొహమ్మద్ నసీర్

గుంటూరు, మేజర్ న్యూస్ : గుంటూరు నగరంలో కలుషిత నీటి వల్ల డయేరియా విజృంభించి ప్రజలు అనారోగ్యానికి గురవుతుండడంతో గుంటూరు తూర్పు నియోజకవర్గం ఇంచార్జ్ మహమ్మద్ నసీర్ గారి ఆధ్వర్యంలో ఉచిత మినరల్ వాటర్ పంపిణీ వాహనాన్ని 53 వ డివిజన్ శారదా కాలనిలో ప్రారంభించారు ఈ కార్యక్రమంలో గుంటూరు జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ గారు, టీడీపీ రాష్ట్ర నాయకులు దాసరి రాజా మాస్టర్ గారు, జాగర్లమూడి శ్రీనివాసరావు గారు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నసీర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో కలుషిత నీటివల్ల డయారియా విజృంభించి ప్రజలు ప్రాణాలు పోయే స్థితికి వచ్చినా ప్రభుత్వ యంత్రాంగం పాలకు సంస్థ క్షేత్రస్థాయిలో ఎక్కడ చర్యలు చెప్పట్టకపోవడం వల్ల ప్రజలు త్రాగునీటి సమస్యతో ఇబ్బందులకు గుర వుతున్నారని గత నెల రోజులుగా నగర మేయర్



కి కమిషనర్ కి, శాసనసభ్యుడికి ఎన్నిసార్లు కంప్లైంట్ చేసిన ఇప్పటికీ స్పందించకపోవడం దారుణమని ప్రభుత్వా నిర్లక్ష్యం వల్ల ఇప్పటికే ఇద్దరు చనిపోయారని ఇప్పటికైనా మొద్దు నిద్ర లేచి చర్యలు చేపట్టాలని ఈరోజు చంద్రబాబు నాయుడు గారి స్ఫూర్తితో ఇంటింటికి ఉచిత మినరల్ వాటర్ అందించే దిశగా వాటర్ పంపిణీ వాహనాలను ప్రారంభించడం జరిగిందని రానున్న రోజుల్లో మరిన్ని వాహనాలు ఏర్పాటు చేసి గుంటూరు తూర్పు నియోజక వర్గంలో ప్రతి ఇంటికి సురక్షిత నీరు అందిస్తామని అలాగే నిన్న చనిపోయిన ఇక్బాల్ కుటుంబానికి మూడు రోజుల్లో 10 లక్షల రూపాయల ఆర్థిక సహాయం చేయకపోతే ప్రభుత్వ కార్యా లయాలను నగరపాలక సంస్థని ముట్టడి వేస్తా మని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ కార్పొరేటర్లు ముప్పవరపు భారతి, పోతురాజు సమత, గుడిమెట్ల దయారత్నం , మహంకాళి నరసింహ రావు, శ్రీను నాయక్, గొళ్ల ప్రభాకర్ రావు,కొత్తూరు వెంకట్, మల్లెంపూడి శ్రీనివాస్, వెంకటేష్, రమణ, గుడిపల్లి వాణి,నాయుడు మల్లిక, రెహమునిస, తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు

## ఘనంగా ఆర్.వి.ఆర్ & జె.సి 39వ వార్షికోత్సవ వేడుకలు



గుంటూరు రూరల్, మేజర్ న్యూస్: జీవితంలో విద్యార్థి దశ మధుర జ్ఞాపకాలను నింపేవిధంగా వుండాలని .. అందుకు తగ్గట్టు తమ విలువైన సమయాన్ని ఉన్నత స్థాయి చేరే లక్ష్యంతో సరైన ప్రణాళికను రూపొందించుకోవాలని ప్రముఖ సినీ నటులు గోపీచంద్ పేర్కొన్నారు. శనివారం నగర శివారు చౌడవరం ఆర్.వి.ఆర్ %ట% జె.సి. ఇంజనీరింగ్ కళాశాల 39వ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిధులుగా ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ ఎడ్వైజర్ ప్రొఫెసర్.వజ్ఝా సాంబశివరావు, ప్రముఖ సినీ హీరో గోపీచంద్ లు విచ్చేశారు. తొలుత వారు కళాశాల ప్రాంగణంలోని రాయపాటి వెంకట రంగారావు, జాగర్లమూడి చంద్రమౌళి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కళాశాలలో అర్హులైన 277 మంది విద్యార్థులకు, ఒక్కో విద్యార్థికి 20 వేల రూపాయల చొప్పున, మొత్తం 55 లక్షల 40 వేల రూపాయల పూర్ అండ్ మెరిట్ స్కాలర్షిప్ లను, కళాశాలలోని వివిధ కోర్స్ లలో ఉత్తమ ఫలితాలు సాధించిన 19 మంది విద్యార్థులను ఎంపిక చేసి ఫస్ట్ అండ్ సెకండ్ ర్యాంకులను ప్రకటిస్తూ ఎండోమెంట్ క్యాష్ అవార్డు లను అందజేశారు. 2006 – 2007 వార్షిక విద్యా సంవత్సరం నుండి ఇప్పటి వరకు భారీ సంఖ్యలో 2 ,099 మంది విద్యార్థిని, విద్యార్థులకు మొత్తం మూడు కోట్ల యాభై మూడు లక్షల నలభై వేల రూపాయల (3,53,40,000/–) నగదు స్కాలర్ షిప్ లను అందజేసినట్లు ఈ సందర్భంగా కళాశాల అధ్యక్షులు డా.రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ముఖ్య అతిధి ఎస్ ఆర్ ఎమ్ యూనివర్సిటీ ఎడ్వైజర్ ప్రొఫెసర్ వజ్ఝా సాంబశివరావు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ ఆవిష్కరణలను చేస్తూ అంకుమపరిశ్రమల స్థాపనల దిశగా విద్యార్థులు ప్రయత్నిస్తూ, దేశం ముందున్న సవాళ్ళను నైవ ుపుణ్యంతో ఎదుర్కొనేందుకు విద్యార్థులు సిద్ధంగా వుండాలని కోరారు. విద్య తో పాటూ సాంస్కృతిక కళల్లో కూడా రాణించాలని, టెక్నాలజీ లో ప్రతి నెల అనేక మార్పులను చోటు చేసుకుంటుందని అందుకు తగ్గట్టు విద్యార్థులకు బోధించడానికి ఉపాధ్యాయులు కూడా తయారవ్వాలని కోరారు. ఆర్.వి.ఆర్,జె.సి. ఇంజనీరింగ్ కళాశాల సాధిసు ్న ఫలితాలు, జాతీయ స్థాయిలో అత్యుత్తమ ర్యాంకులు అభినందనీయం అని అందుకు తానూ గమనించిన సౌకర్యాలు ఉన్నత విద్యార్హత , నైవపుణ్యం గల్గిన అధ్యాపక బృందంతో పాటూ అన్ని విధాలా సహకారాలు అందజేస్తున్న యాజమాన్యం అని ఆయన ఈ సందర్భంగా కొనియాడారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు చేసిన జానపద, సాంస్కృతిక, నృత్య నాట్య ప్రదర్శనను, వెస్టన్ డాన్స్, మిమిక్రీ, మరియు వివిధ సందేశాత్మక నాటక ప్రదర్శనలలు ఉత్సాహంగా సాగాయి. కళాశాల ప్రాంగణం లో విద్యార్థులు వివిధ రకాల ఆటల పోటీల స్టాల్స్ , గ్రామీణ వాతావరణాన్ని తలపించే స్టాల్స్, చేతి కళాకృతులచే తయారు చేసిన ఆటబొమ్మల స్టాల్స్, తిను బండారాల స్టాల్స్, ప్రాచీన కాలం తరహాలో రూపొందించిన ఫోటో స్టుడియో స్టాల్స్ ఒక ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థుల ఆనందోత్సాహాల సందడితో కళాశాల ప్రాంగణం పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో అతిధులను కళాశాల పాలకమండలి సభ్యులు దుశ్శాలువాలను కప్పి, మెమొంటోలు అందజేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్, కళాశాల సెక్రటరీ %ట% కరెస్పాండెంట్ రాయపాటి గోపాల కృష్ణ , కళాశాల ట్రెజరర్ డా.కొండబోలు కృష్ణ ప్రసాద్, కళాశాల వైస్–ప్రెసిడెంట్ జాగర్లమూడి మురళి మోహన్, కళాశాల పాలకమండలి సభ్యులు గద్దె మంగయ్య, పి. గోపి చంద్, కె.రంగారావు, కళాశాల ప్రిన్సిపాల్ డా.కొల్లా శ్రీనివాస్, కళాశాల అకడమిక్ అండ్ ఆర్%ట%డి డైరెక్టర్ డా: కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ %ట% అడ్మినిస్ట్రేషన్ ఎన్.వి. శ్రీనివాస రావు, కార్యక్రమ నిర్వాహక కన్వీనర్ పొన్నం కిశోర్, నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ మరియు అనుబంధ కళాశాలల పాలకవర్గ సభ్యులు, ప్రిన్సిపాల్స్, కళాశాల వివిధ శాఖల విభాగాధిపతులు, కళాశాల అధ్యాపక అధ్యాపకేతర బృందం విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అలరించిన నిర్విరామ వీణా కచేరి



గుంటూరు (సాంస్కృతికం) మేజర్ న్యూస్ : స్థానిక బృందావన గార్డెన్స్ శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయ పద్మావతి కళ్యాణమండపంపై రామరాజు ఫౌం డేషన్, వాగ్దేవి సంగీత నిలయం సంయుక్త ఆధ్వర్యంలో శనివారం జరిగిన నిర్విరామ వీణాకచేరి ప్రేక్షకులను ఆకట్టుకుంది. సంగీత విద్వాంసులు రామరాజు లక్ష్మీశ్రీని వాస్, బి. రవికిరణ్, ఎ. భారతీదేవి, బి. శ్రీవిద్య, ఆర్. పద్మాచక్రవర్తి, యస్. నాగలక్ష్మి, కె. శశిధర్, డి. శ్రీనివాస్, యం. సరయుశ్రీ మాల్కోస్ వీణపై పంచరత్న కీర్తనలు పలువురు వాగ్గేయకార కీర్తనలను శ్రావ్యంగా పలికించారు. మృదంగంపై పి.యస్. ఫల్గుణ్, ఘటంపై యం. హరిబాబు వాయిద్య సహకారం అందించారు. అనంతరం జరిగిన సభకు సంస్థ చైర్మన్ డాక్టర్ రామరాజు శ్రీనివాస్ అధ్యక్షత వహించారు. అతిథులుగా రాష్ట్ర అధికార భాషా సంఘం అధ్యక్షులు పి. విజయబాబు, సాహితీవేత్తలు డాక్టర్ వోలేటి పార్వతీశం, డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు, ఆలయ కమిటి అధ్యక్షులు సీహెచ్. మస్తానయ్య తదితరులు పాల్గొని ప్రముఖ వీణావిద్వాంసులు డి. శ్రీనివాస్‌ను పద్మశ్రీ డాక్టర్ ఈమని శంకరశాస్త్రి స్మారక పురస్కారంతో ఘనంగా సత్కరించారు.

# 2న ప్రత్యామ్నాయ సంస్కృతి మేళ



గుంటూరు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్ దళిత మహాసభ ఆధ్వర్యంలో మార్చి రెండవ తేదీన మధ్యాహ్నం రెండు గంటల నుంచి గుంటూరులోని శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో ప్రత్యామ్నాయ సంస్కృతి మేళ జరగనున్నట్లు కార్యక్రమ కన్వీనర్, భీమ్సేన్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షులు నల్లపు నీలాంబరం,ఆహ్వాన సంఘం కార్యదర్శి, భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ తెలిపారు. శనివారం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరం ప్రాంగణంలో కార్యక్రమం వివరాలను వెల్లడిస్తూ పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లౌకిక వాదాన్ని ప్రజాస్వామ్యాన్ని సమర్థించే అన్ని ప్రజాసంఘాల అన్ని రాజకీయ పార్టీలతో సంస్కృతి మేళ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ముఖ్యఅతిథిగా అభినవ అంబేద్కర్ మహాకవి సామాజిక రాజకీయ దార్ సనికలు డాక్టర్ కత్తి పద్మారావు హాజరు కానున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ జీవిత చరిత్ర మూడవ భాగం పుస్తకావిష్కరణ జరుగుతుందన్నారు. కార్యక్రమంలో గంటా ప్రభుదాసు,నాదెండ్ల బ్రహ్మయ్య,పిల్లి విద్యాసాగర్, జూపూడి శ్రీనివాసరావు,కైలా జయసుధ,ఉగ్గం సాంబశివరావు,చిన్నం డేవిడ్ విలియమ్స్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన శాఖ పొన్నూరులో స్థాపించుటకు అవగాహన సమావేశం

పొన్నూరు మేజర్ న్యూస్ : ఆంధ్రప్రదేశ్లో అన్ని జిల్లాలలో 110 శాఖలతో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ విస్తరించి ఎన్నో సేవా కార్యక్రమములు నిర్వహించుచున్నది . మానవత స్వచ్ఛంద సేవా సంస్థ నూతన శాఖను పొన్నూరులో ప్రారంభించుటకు ఈరోజు నిడుబ్రోలు లోని గోభూమి ప్రాంగణంలో మొదటి అవగాహన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి స్థానిక ప్రముఖులు బోడపాటి రామారావు, నన్నపనేని ప్రభాకర్ రావు, రామినేని కిషోర్, వెలగ వెంకటేశ్వర్లు, కే రామ చంద్రరావు, జి శివరామకృష్ణ, వి రాజేంద్ర చౌదరి మరియు 25 మంది స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు. రోటరీ క్లబ్ లోని, లయన్స్ క్లబ్ మరియు స్థానిక సేవా సంస్థల ప్రముఖులు పాల్గొన్నారు. మానవత సంస్థ ఆశయాల గురించి గుంటూరు మానవతా శాఖ చైర్మన్ పావులూరి



రమేష్, డైరెక్టర్ ఉప్పల సాంబశివరావు మరియు బండ్లమూడి నాగేశ్వర మిత్ర గార్లు వివరించారు. మానవతా స్వచ్ఛంద సేవా సంస్థలో మొత్తం పది ఆశయాలతో 10 విభాగాల ద్వారా సేవలు అందిస్తుంది. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ కుల మత రాజకీయ వర్గ రహితంగా చాలా నిజాయితీగా రాష్ట్రవ్యాప్తంగా సేవలందించడం వల్ల రాష్ట్రంలో ముఖ్యమైన సేవా సంస్థగా ఎదిగిందని ఈ సంస్థను పొన్నూరులో ప్రారంభించుకోవడం వలన ఈ ప్రాంత ప్రజలకు ఎన్నో సేవలు అందే అవకాశం ఉందని వక్తలు తెలియజేశారు. మానవత స్వచ్ఛంద సంస్థను పొన్నూరులో స్థాపించడానికి సమావేశానికి విచ్చేసిన అందరూ సుముఖత వ్యక్తం చేసి మానవత మెంబర్లుగా నమోదయ్యారు పొన్నూరు, నిడుబ్రోలు, పరిసర గ్రామాలలోని ఎక్కువమంది తో మానవత సంస్థ పొన్నూరు శాఖలో మెంబర్లుగా చేర్చి త్వరలో శాఖను ప్రారంభించుటకు సమయం నిర్ణయిస్తామని నిర్వాహకులు తెలిపారు.

# తెనాలి సబ్ జైలు మూసివేత




తెనాలి,మేజర్ న్యూస్: నూతన సబ్ జైలు నిర్మించేందుకు సబ్ జైలు మూసివేస్తున్నట్లు జైలర్ ఏ.కృష్ణరావు తెలిపారు.శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ నూతన జైలు నిర్మించేందుకు ప్రస్తుతం ఉన్న సబ్ జైలును మూసివేస్తున్నామని,ప్రస్తుతం ఇక్కడ ఉన్న ముగ్గురు మహిళ ఖైదీలను గుంటూరు జిల్లా జైలుకు ,బాపట్ల సబ్ జైలుకు 10 మందిని,రేపల్లె సబ్ జైలుకు 23 మందిని తరలించామన్నారు.త్వరలోనే నిర్మాణ పనులు ప్రారంబిస్తామన్నారు. ఆధునీకరణతో రూపకల్పన చేయనున్నట్లు తెలిపారు.

# భావితరాల భవిష్యత్తుకు తెదేపా బాట - కోవెలమూడి రవీంద్ర



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : విభజన ఆంధ్రప్రదేశ్ ఆర్థిక లోటును అధిగమించి రాష్ట్రాన్ని గాడినపెడుతున్న సమయంలో, సైకో మనస్తత్వం కలిగిన జగన్ రెడ్డి సర్వనాశనం చేసారని, ఇన్ని అవాంతరాలను అధిగమించి భావితరాల భవిష్యత్తుకు చంద్రబాబు బాటలు వేయనున్నారని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) తెలిపారు. శనివారం గుంటూరు 32వ డివిజన్ లో "బాబు ష్యూరిటీ – భవిష్యత్తుకు గ్యారెంటీ" కార్యక్రమం నిర్వహించారు. డివిజన్లో బ్రాడీపేట నుండి ఈ కార్యక్రమం నిర్వహించారు. డివిజన్ లోని ప్రజలకు టీడీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ప్రజలకు చేకూరే లబ్దిని వివరిస్తూ, చంద్రబాబు సంతకంతో కూడిన బాండ్ పత్రాన్ని అందజేసారు. ఈ సందర్భముగా కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ.. పేదలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామని డాంబికాలు పలుకుతున్న జగన్ రెడ్డి, మాతో పాటు ఈ కార్యక్రమంలో పాల్గొంటే తెలుస్తుంది నీ పథకాలు సంగతి ఏంటనేది కరెంట్ బిల్లు అధికంగా వస్తే పెన్షన్ కట్, అమ్మవడీ ఫట్ అని కోవెలమూడి రవీంద్ర (నాని) ఎద్దేవా చేసారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే నిబంధనలు లేకుండా సంక్షేమ పథకాలు అందిస్తామని కోవెలముడి రవీంద్ర హామీనిచ్చారు.ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు జుపిటర్ ప్రసాద్, ఈరెంటి వర ప్రసాద్, కట్టా కాళిదాస్, హుస్సేన్, కొప్పకూల నారాయణ, నాగజయంతి,గడ్డం శ్రీను,మస్తాన్ వలి,కరీముల్లా,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక ఎన్నికలకు అధికారులు సిద్ధంగా ఉండాలి

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : రానున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణకు అధికారులు పూర్తిస్థాయిలో సమాయత్తం కావాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం కలక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో ఈఆర్ఓ లు, ఏఈఆర్ ఓ లు మరియు నోడల్ అధికారులతో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి , నగరపాలక సంస్థ కమిషనర్ కీర్తి చేకూరి , తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్ జైన్ , డిఆర్ఓ పెద్ది రోజా తో కలసి ఎన్నికల సన్నద్ధతపై కమిటీ ల వారీగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో అందుకు సన్నద్ధతగా వివిధ టీములకు నోడల్ అధికారులుగా విధులు కేటాయించడం జరిగిందన్నారు. వారందరూ ఎన్నికల నియమావళిని, విధి విధానాలను బాగా ఆకళింపు చేసుకొని ఎన్నికల విధులు



సక్రమంగా నిర్వహించాల్సి వుంటుందని తెలిపారు. జనవరి 22వ తేదికి పూర్వం వున్న క్లైమ్స్ అన్ని కూడా మరో మూడు రోజుల లోపు పూర్తి చేయాలన్నారు. అలా మూడు రోజుల లోపు పూర్తి చేయని అధికారులపై నిబంధనల మేరకు క్రమశిక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సమీక్షలో మ్యాన్ పవర్ మేనేజ్మెంట్, ట్రైనింగ్ మేనేజ్మెంట్ , మెటీరియల్ మేనేజ్మెంట్, ట్రాన్స్ పోర్ట్ మేనేజ్మెంట్, కంప్యూటరైజేషన్, సైబర్ సెక్యూరిటి , స్వీప్ యాక్టివిటీ, లా అండ్ ఆర్డర్ , సెక్యూరిటి ప్లాన్ , ఈవియం మేనేజ్మెంట్ , మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ , ఎక్స్పెండిచర్ మానిటరింగ్ , బ్యాలెట్ పేపర్ / పోస్టల్ బ్యాలెట్ , మీడియా మేనేజ్మెంట్ , కమ్యూనికేషన్ ప్లాన్ , ఎలక్టోరల్ రోల్ , కంప్లయింట్ రెడ్రసల్ అండ్ ఓటర్స్ హెల్ప్ లైన్ టీముల నోడల్ అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా చేపడుతున్న చర్యలను వివరించడం జరిగింది. ఎన్నికల కమిషన్ వారి నియమ నిబంధనల మేరకు ఎన్నికల విధులు కేటాయించిన ప్రతి అధికారి బాధ్యతగా పని చేయాలన్నారు. ఎన్నికల వీధుల్లో ఎలాంటి నిర్లక్ష్యం , నిర్లిప్తత సహించడం జరగదని జిల్లా కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో డీఆర్ఓ కె. చంద్రశేఖర రావు , స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కె.స్వాతి , ఆర్డిఓ శ్రీఖర్ , పీడీ డీఆర్డీఏ హరిహరనాథ్ , డీటీసీ షేక్.కరీం , డిఈఓ శైలజ , వివిధ కమిటీల నోడెల్ అధికారులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం స్వాధీనం



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుర్తు తెలియని మగ వ్యక్తి (33) మృత దేహాన్ని శనివారం నల్లపాడు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. పెద్ద పలకలూరు రోడ్డు గుంటూరు క్లబ్ ప్రక్కన నీటి సంపులో పడి చనిపోయినట్లు స్థానికులు గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. సిఐ రాం బాబు ఆదేశాల మేరకు ఎస్ఐ సాంబశివరావు నాయక్ కేసు నమోదు చేసి చేపట్టారు. మృతుని చేతి పై ఓం అనే పచ్చబొట్టు ఉంది. మృతదేహాన్ని ప్రభుత్వ వైద్యశాల మార్చురీలో భద్రపరిచినట్లు పోలీసులు తెలిపారు. ఆచూకీ కోసం సీఐ ఫోన్ నెంబర్ 8688831376 కు సంప్రదించాలని వారు కోరారు.

## ఎన్నికల నియమావళి పై ఒకరోజు శిక్షణ



గుంటూరు క్రైం, మేజర్ న్యూస్: గుంటూరు జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఉత్తర్వుల ప్రకారం జిల్లాలో పని చేస్తున్న ఏ.ఎస్.ఐ మరియు హెడ్ కానిస్టేబుల్ కు ఎన్నికల నియమావళి గురించి ఒక్కరోజు వర్క్ షాప్ ను అడ్మిన్ ఏ ఎస్పి రమణమూర్తి శనివారం నిర్వహించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లు తో మర్యాదపూర్వకంగా మాట్లాడాలని సూచించారు. తమ పరిధిలో ఉన్న గ్రామాలలో ఎన్నికల నియమాలు గురించి అవగాహన కార్యక్రమాలు, సదస్సులు, సమావేశాలు పిస్ కమిటీ ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు. వెస్ట్ డిఎస్పి మహేష్, డి సి ఆర్ బి డిఎస్పి శ్రీనివాసరావు, ఎలక్షన్ నోడల్ అధికారులు చంద్ర శేఖర్, హెడ్ కానిస్టేబుల్ నుండి ఏ.ఎస్. ఐల వరకు హాజరైనారు.

## నరసరావుపేట నుంచి పోటీకి సిద్ధం



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : వచ్చే ఎన్నికల్లో నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నట్టు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు స్పష్టం చేశారు. ఇటీవల ఉండవల్లిలో తెదేపా అధినేత చంద్రబాబుతో ఆయన సమావేశమైన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో నియోజవకర్గంలో ఎన్నికల ప్రచారానికి శనివారం శ్రీకారం చుట్టారు. శనివారం నరసరావుపేటలోని తన కార్యాలయంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ సభ్యులతో, కోటప్పకొండ రోడ్డులోని ఓ ఫంక్షన్ హాల్లో జిల్లాలోని న్యాయవాదులతో ఎంపీ సమావేశమయ్యారు. సాగునీటి ప్రాజెక్టుల అనుసంధానం, యువతకు ఉద్యోగాలు, వ్యాపార సముదాయాల పెంపు తదితర అంశాలను అందుబాటులోకి ఉద్దేశంతోనే పోటీకి సిద్ధమవుతున్నట్టు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో తనకు సహకరించాలని వ్యాపారులను కోరారు. నియోజకవర్గంలో గత నాలుగున్నరేళ్లలో తాను చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరించారు. ప్రతి మండల కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి, పల్నాడులో పీఎం గతిశక్తి కింద లాజిస్టిక్ హబ్ ఏర్పాటు చేయాలనే సదుద్దేశంతో మళ్లీ పోటీ చేయాలని ముందుకు వచ్చినట్టు తెలిపారు.

## పాలవెల్లువపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ

గుంటూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం జగనన్న పాలవెల్లువ కార్యక్రమం ద్వారా పాల సేకరణ కేంద్రానికి పాలు పోస్తున్న రైతులకు లీటరుకు అధిక ధరను చెల్లించి ఎంతో ఆర్ధిక లబ్ది చేకూరుస్తున్నదని జిల్లా కలెక్టర్ ఎం.వేణు గోపాల్ రెడ్డి తెలిపారు. శనివారం మధ్యాహ్నం కలక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ నుండి జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి , సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి తో కలసి జగనన్న పాలవెల్లువ కార్యక్రమంపై అధికారులతో వెబెక్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈ రోజు ప్రత్తిపాడు , పెదనందిపాడు మండలం గిరిజవోలుగుంటపాలెం లోని పాల సేకరణ కేంద్రం మరియు బల్క్ మిల్క్ కూలింగ్ సెంటర్లను సంయుక్త కలెక్టర్ తో కలసి పరిశీలించడం జరిగిందన్నారు. పాల సేకరణ కేంద్రంలోని సిబ్బందికి పాల నాణ్యత పరీక్ష మరియు బిల్లింగ్ వేయడం వంటి అంశాలపై మరింత సాంకేతిక శిక్షణ అవసరముందని గమనించడం జరిగిందన్నారు. అలాగే సాంకేతిక పరికరాలను ఎప్పటికప్పుడు బాగుచేసి పాల కేంద్రానికి పాలు పోసే వారికి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు. మండల అభివృద్ధి అధికారి , ప్రత్యేక అధికారి , పంచాయితీ సెక్రెటరీ , ప్రమోటర్లు వాలంటీర్లు సమన్వయంతో పాలు పోసేందుకు రిజిష్టర్ చేసుకున్న రైతులకు అవగాహన కల్పించి వారు అధిక ఆర్ధిక లబ్ది పొందే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఇది రైతులకు మేలు చేకూర్చే మంచి కార్యక్రమం అయినందున సంబంధిత అధికారులు మనసుపెట్టి పని చేయాలన్నారు. ప్రత్తిపాడులోని గ్రామ సచివాలయం -3 నందు ఏర్పాటు చేసిన పాల సేకరణ కేంద్రంలో వున్న సాంకేతిక సమస్యను వెంటనే సరిచేయాలన్నారు.

# గుంటూరులో డయేరియా ప్రబలుతుంటే ప్రభుత్వాన్ని నిర్లక్ష్యం కమ్మేసింది



గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : 'గత వారం రోజులుగా గుంటూరు నగరంలో ప్రజలు అతిసార వ్యాధి బారినపడి.. సుమారు 200 మందికిపైగా ఆస్పత్రి పాలైతే వైసీపీ ప్రభుత్వం తీసుకున్న చర్యలు ఏమీ లేవు. ఈ ఒక్క రోజే 15 మంది వరకు బాధితులు వచ్చినట్లు వైద్యులు, సిబ్బంది చెబుతున్నా.. ప్రభుత్వం నుంచి ఇప్పటి వరకు సరైన స్పందన లేదు. ప్రజలు ఆపదలో ఉన్నపుడు రాజకీయాలకు అతీతంగా పాలక వర్గం వేగంగా స్పందించాలి. యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం దీనిపై పూర్తిస్థాయిలో బాధ్యత తీసుకోవాలి' అని జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. గుంటూరు నగరంలో గత కొద్దిరోజులుగా కలుషిత నీరు తాగడం వల్ల వివిధ ప్రాంతాల్లోని ప్రజలు అతిసార వ్యాధి బారిన పడి వాంతులు, విరేచనాలతో వరుసగా గుంటూరు సర్వజన ఆస్పత్రిలో చేరుతున్నారు. విషయాన్ని తెలుసుకున్న మనోహర్ సమస్య తీవ్రం కావడటంతోపాటు, మరణాలు నమోదు అవుతుండటంతో శనివారం గుంటూరు సర్వజన ఆస్పత్రికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు. బాధితులతో, వారి కుటుంబ సభ్యులతో ప్రత్యక్షంగా మాట్లా డారు. అందుతున్న వైద్యం గురించి ఆస్పత్రి వైద్యు లు, సిబ్బందితో మాట్లాడి బాధితుల పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితుల ఆరోగ్యం గురించి వాకబు చేశారు. జాగ్రత్తగా ఉండాలని తగిన సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆస్పత్రి వద్ద విలేకరులతో నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ "రూ.1400 కోట్ల బడ్జెట్ ఉన్న గుంటూరు నగరపాలక సంస్థ నీటి సరఫరా విషయలో ఎక్కడ లోపాలున్నాయో ఇప్పటి వరకు గుర్తించలేదు. బాధితులు రోజురోజుకూ పెరుగుతున్నారు. ప్రభుత్వం నుంచి తూతూమంత్రపు స్పందన తప్ప, సమస్యను పరిష్కరించేలా ప్రయత్నం జరగకపోవడం విచారకరం. వెంటనే ప్రభుత్వం స్పందించి గుంటూరు నగరంలో ఇంటింటి సర్వే చేపట్టాల్సిన అవసరం ఉంది. మిగిలిన వారికి తగిన వైద్యం అందించాలి. ఆస్పత్రికి రాకుండా ఇళ్ల వద్దనే చికిత్స తీసుకుంటున్న వారి కోసం ప్రత్యేక వైద్య శిబిరాలను వెంటనే ఏర్పాటు చేయాలి. అసలు తాగునీటి సరఫరా విషయంలో ఏం జరిగిందో విచారణ చేపట్టాలి. కలుషిత నీటి వల్ల అతిసారం బారిన పడి ముగ్గురు మృతి చెందడం చిన్న విషయం కాదు. గుంటూరు నగరపాలక సంస్థ అధికారులు విషయాన్ని సీరియస్ గా తీసుకోవాలి. మురికివాడల్లోనే ఎక్కువగా బాధితులు కనిపిస్తున్నారు. ఆ వాడలకు వెళ్లే తాగునీటి సరఫరాను పరీక్షలకు పంపాలి. ఏమైనా లోపాలుంటే వెంటనే సరిచేయాలి. ఘటనపై విచారణ చేయించాలి నగరపాలక సంస్థ అధికారులు యంత్రాంగాన్ని వేగంగా పని చేయించేలా చూసి, తాగునీటి సరఫరాలోని లోపాలను వెంటనే అరికట్టాలి. గుంటూరు లాంటి పెద్ద నగరంలో సుమారు 15 లక్షల మందికి పైగా ఉండే నగరంలో జరుగుతున్న మంచి నీటి సరఫరాలో ఎన్నో లోపాలున్నట్లు ప్రాథమికంగా తేలింది. నీటిని కనీసం ఫిల్టరైజేషన్ చేయకుండానే, శుద్ధి చేసే బెడ్ల పరిస్థితి అత్యంత దారుణంగా ఉందనే సమాచారం వచ్చింది. దీనిపై వెంటనే దృష్టి సారించాలి. నీటిని శుద్ధి చేసే వ్యవస్థపై దృష్టి సారిస్తే లోపం ఏమిటనేది పూర్తిగా తెలుస్తుంది. బాధితులకు జనసేన పార్టీ తరఫున అండగా నిలుస్తాం. బాధితులకు తగిన ఆహార పదార్థాలు, మందులు, హెల్త్ డ్రింక్స్ ను పార్టీ తరఫున సరఫరా చేసే బాధ్యతను తీసుకుంటాం. అలాగే ప్రభుత్వం తరఫున కూడా బాధితులకు తగిన ఆర్థిక సాయం అందించాలి. అలాగే వారి ఆరోగ్యం మెరుగుదల కోసం వెంటనే తగిన చర్యలు చేపట్టాలి. విషయాన్ని చిన్నదిగా చూపాలనే దృష్టిని పక్కన పెట్టి, సమస్యను యుద్ధ ప్రాతిపాదికన పరిష్కరించేలా చర్యలు చేపట్టాలని జనసేన పార్టీ డిమాండు చేస్తోంది. ఇంతమంది బాధితులుగా మారడానికి కారణమైన పరిస్థితులపై విచారణ చేపట్టాలి. ముగ్గురు మృతి చెందిన అంశాన్ని ప్రభుత్వం సీరియస్ గా తీసుకోవాలి. మృతుల కుటుంబాలకు తగిన ఆర్థిక సాయం అందించాలని కోరుతున్నాం" అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్, గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు, గుంటూరు నగర అధ్యక్షులు నేరెళ్ల సురేశ్ తదితరులు పాల్గొన్నారు.

# స్వలాభం కోసం కార్పోరేషన్ పై దుష్ప్రచారం - మేయర్ ఆగ్రహం

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో : గుంటూరు నగర ప్రజలకు స్వచ్ఛమైన త్రాగు నీటిని నగర పాలక సంస్థ అందిస్తుందని, నిరాధార అసత్య వార్తలను ప్రచురించి ప్రజలను భయ భ్రాంతులకు గురిచేయవద్దని,రాజకీయ ప్రయోజనాలకోసం కొన్ని పార్టీల వారు వారి స్వలాభం కోసం ప్రకటించే అసత్య వార్తలను కొన్నిపత్రికలూ యధేచ్ఛగా ప్రచురిస్తున్నాయని నగర మేయర్ కావటి శివ నాగ మనోహర్ నాయుడు అన్నారు. శనివారం నగర పాలక సంస్థ కౌన్సిల్ సమావేశం మందిరం నందు నగర కమీషనర్ కీర్తి చేకూరి, డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్రబాబు లతో కలిసి నగరంలో త్రాగు నీటి సరఫరా పై జరుగుతున్న నిరాధార ప్రకటనల పై విలేఖరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ, గత వారం రోజుల నుండి గుంటూరు నగర్ పాలక సంస్థ సరఫరా చేస్తున్న త్రాగు నీరు సరఫరా పై పలు పార్టీలు, కొన్ని పత్రికలూ నిరాధారమైన ప్రకటనలు చేస్తూ ప్రజలను భయాందోళనకు గురిచేస్తున్నాయన్నారు. గుంటూరు నగర పజలకు స్వచ్ఛమైన త్రాగు నీరు అందించడంలో నగర పాలక సంస్థ కృతనిశ్చయంతో ఉన్నదని తెలిపారు. ఈ మధ్య కాలంలో శారదా కాలని 25 లైనులో పద్మ అనే మహిళ మృతి చెందినా ఘటన మా ద్రుష్టికిరాగానే అధికారులు ప్రజాప్రతినిధులు పూర్తి అప్రమత్తంగా వ్యవహరించామన్నారు. ముందస్తు జాగ్రత్త చర్యలలో భాగంగా పద్మ కుటుంబ సభ్యులను పరిసర ప్రాంత వాస్తులను ఇంటింటి ఆరోగ్య సర్వే ద్వారా వివరాలు తీసుకోగా ఎవరికీ ఎటువంటి అనారోగ్య సమస్య లేదని తెలిసిందన్నారు. డయేరియా ప్రాథమిక లక్షణమే ఒకే ప్రాంతం వారికి కుటుంబం అందరికి కలుషిత నీరు త్రాగితే పరిసర ప్రాంత ప్రజలందరికి కూడా ఏకకాలంలోఅనారోగ్య సమస్యలు వస్తాయన్నారు. అయినప్పటికీ శారదా కాలని పరిసర ప్రాంతాలలో అన్ని విభాగాల అధికారులు,



సిబ్బందితో పాత త్రాగు నీటి పైపు లను మార్చడం, స్కవర్ పిట్ లను ఏర్పాటు చేయడం, కాలువలకు సమాంతరంగా ట్యాపులను షిఫ్ట్ చేయుట జరుగిందన్నారు. సంఘటన జరిగిన గంటల్లోనే అధికారులు మరియు ప్రజాప్రతినిధులు అప్రమత్తమై తక్షణ చర్యలు తీసుకొనుట జరిగిందన్నారు. శుక్రవారం మరణించిన ఇక్బాల్ కూడా డయేరియా తో మరణించలేదని తీవ్రమైన నిమోనియా, నియంత్రనలేని షుగర్, చికెన్ ఫాక్స్ వలన మృతి చెందినట్లు ప్రభుత్వ వైద్య శాల వైద్యులు నివేదిక ఇచ్చారన్నారు. ఇక్బాల్ మృతిని కూడా డయేరియాతో మృతి చెందినట్లు కొన్ని ప్రత్రికలు అసత్య ఆరోపణలు ప్రచురించుట తగదన్నారు. 2018 మర్చిలో గత ప్రభుత్వ హయాంలో 27 మంది మృతి చెందటం, షుమారు 2 వేల మందికి పైగా హాస్పిటల్స్ లో చికిత్స పొందటం అందరికి తెలిసిందేనని, నాడు ప్రభుత్వం ప్రదర్శించిన అలసత్వాన్ని ప్రస్తుత జగన్ మోహన్ రెడ్డి గారి నాయకత్వంలోని పాలక వర్గం, అధికారులు ప్రదర్శించరని, ప్రజా సంక్షేమం కోసం అహర్నిశలు కృషిచేస్తారని తెలిపారు. గుంటూరు నగరంలోని షుమారు 10 లక్షల మంది జనాభాకు అందిస్తున్న త్రాగు నీటిని అనేక పరీక్షల అనంతరం ప్రజలు సరఫరా చేయుట జరుగుతుందని, షుమారు రోజుకు వెయ్యికి పైగా క్లోరిన్ టెస్టులు కూడా చేస్తున్నామన్నారు. నగరంలోని మినరల్ వాటర్ ప్లాంట్స్ లో త్రాగు నీటి నాణ్యత పై పరీక్షలు నిర్వహించాలని ఫుడ్ కంట్రోల్ డిపార్టు మెంటు కు లేఖ వ్రాస్తామని తెలిపారు. కమీషనర్ మాట్లాడుతూ, గుంటూరు నగరానికి త్రాగు నీరు అందే ప్రకాశం బ్యారేజిలో పులిచింతల నుండి వచ్చే నీటిలో టర్బిడిటి ఉంటుందని, జనవరి 27 న పత్రికాముఖంగా తెలిపి ప్రజలు కొన్ని రోజులు కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని తెలిపామన్నారు. అయిన ప్పటికీ అప్పటినుండి వచ్చిన నీటిని ఎప్పటికప్పుడు హెడ్ వాటర్ వర్క్స్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన రీజినల్ ల్యాబ్ నందు పరీక్షలు నిర్వహించిన పిదపనే శుద్ధ నీటిని సరఫరా చేయుట జరుగుతునన్నారు. అంతేకాక ప్రతి రిజర్వాయర్ క్లోరిన్ ప్లాంట్ ద్వారా రిజర్వాయర్ ను నీటినితో నింపే సమయంలోనే క్లోరిన్ గ్యాస్ ను తగు పాళ్ళలో కలుపుత జరుగుతునన్నారు. నగరంలోని అన్ని రిజర్వాయర్లు నిర్దేశిత గడువుమేరకు శుభ్రం చేస్తున్నామని, త్రాగు నీటి సరఫరా సమయంలో శాంపిల్స్ కూడా తీస్తున్నా మన్నారు. నగర పాలక సంస్థ నీటిని సరఫరా చేసే ప్రాధాన్ పంపింగ్ నుండి గృహాలకు చేరే వరకు చేసిన పరీక్షలలో క్లోరిన్ తగు పాళ్ళలో ఉన్నట్లు గుర్తించామన్నారు. శారదా కాలనీలో అనారోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి అని తెలిసిన వెంటనే ఇంజనీరింగ్ అధికారులతో ప్రతి లైన్ సర్వే చేసి ఎక్కడైనా పైప్ లైను లీకులున్నా తక్షణం మరమ్మతులు చేయడం అవసరమైతే నూతన పైప్ లైన్లను వేయడం జరిగిందన్నారు. నగరంలో వై.యస్.ఆర్.సి.పి పాలక వర్గం అధికారంలోకి వచ్చాక ఎన్నడూ లేని విధంగా సి.సి రోడ్లు, డ్రైన్లు పార్టీలకతీతంగా ఏర్పాటు చేస్తున్నామని, పాలక వర్గం పై విష ప్రచారం చేయడానికే కొందరు డయేరియా ప్రకటనలతో ప్రజలను భయాం దోలనలకు గురిచేస్తున్నారన్నారు.

# ఉయ్యూరు వీరమ్మ తల్లి చరిత్ర...



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** వీరమ్మ తల్లి కి అయిదు వందల సంవత్సరాల చరిత్ర వుంది. ఆ కాలమ్ లో పశ్చిమ గోదావరి జిల్లా ఏలూరుకు దగ్గర పెద కడియం అనే గ్రామం లో యాదవ కులానికి చెందిన బొడ్డు వారి ఆడ పడుచు గా ఆమె జన్మించింది. తండ్రి పరశురామయ్య, తల్లి పార్వతమ్మ.పరమేశ్వర వర ప్రసాదం గా జన్మించినందున వీర శివమ్మ అని పేరు పెట్టారు. చిన్న తనం నుంచి భక్తీ శ్రద్ధ లతో,దైవ చింతన తో పెరిగింది. ఉయ్యూరు గ్రామానికి చెందిన యాదవ దంపతులు పారుపూడి చలమయ్య, చెల్లమ్మ ల పెద్ద కుమారుడు చింతయ్య తో, ఆమె ఎనిమిదవ ఏట జ్యేష్ట శుద్ధ దశమి నాడు,పెదకడియంలో ఆమెకు వివాహం చేశారు. కొంత కాలమ్ పుట్టింట్లో నే వుంది, యుక్త వయసు రాగానే ఉయ్యూరు లోని మెట్టి నింటికి సంసార జీవన మాధుర్యాన్ని అనుభవించ టానికి పుట్టి నింటి వారు పంపారు. అత్త వారింట్లో అందరి అభిమానాన్ని, ఆదరాన్ని పొందింది వీరమ్మ. తన సేవా తత్పరత తో అత్త గారైన మేనత్తను, మామయ్యను మెప్పించింది. మరది భోగయ్య ను బిడ్డ లాగ చూసింది. చుట్టు పక్కల వారికే కాక బంధు గణానికీ అంతటికీ ఆమె ఉత్తమా ఇల్లాలు అయింది. భర్త సేవలో జీవితం ధన్యం చేసుకోంది. కాలమ్ ప్రశాంతం గా గడిచి పోతోంది. ఇంతలో కుటుంబం లో ఒక అలజడి రేగింది. మరది భోగయ్యకు అచ్చమ్మ తో వివాహ మైంది. ఆమె గర్విష్టి, విద్యా హీన ఆమెకు వీరమ్మ మీద అసూయా పెరిగింది. ఊరందరూ తోడి కోడలు వీరమ్మను మెచ్చు కోవటం ఆమె కు బాధ కలిగి అలిగి పుట్టింటికి చేరింది. అయితే సాధ్వి వీరమ్మ, అత్త మామలకు, మరిదికి నచ్చ చెప్పి, తోడి కోడల్ని, మళ్ళీ అత్త వారిల్లు చేరేట్లు చేసింది. ఆమె మనసు లోని అసూయా తొలగి పోయి, తోడికోడళ్ళు అన్యోన్యం గా వుంటూ, వూరి వారికి ఆదర్శ మైనారు.

### భర్త మరణం - సహగమనం

ఉయ్యూరు గ్రామం లో, కరణం సుబ్బయ్య కు స్త్రీ వ్యామోహం ఎక్కువ. అతని కళ్ళు సాధ్వీ మణి వీరమ్మ పై పడ్డాయి. లోబరుచు కోవటానికి ఎన్నో ప్రయత్నాలు చేశాడు. దగ్గర లో వున్న గురజాడ గ్రామం లోని తన బావ మరిది సీతయ్య ను తనకు సాయం చేయమని బ్రతిమి లాడాడు. అతడు రావణాసురుడికి మారీచుడు చేసి నట్లు హిత బోధ చేశాడు. చెవి కెక్క లేదు. ఎంతైనా బావ కదా తన సోదరి కాపురం ఏమవుతుందో ననే భయం సీతయ్య కు పట్టు కొంది. మంత్ర తంత్రాలు తెలిసిన సీతయ్య మెత్త బడి చివరికి సాయం చేయ టానికి ఒప్పు కున్నాడు.మేకల,గొర్రెల మేత కోసం చింతయ్య,భోగయ్య సోదరులు వాటిని తోలు కోని ఉత్త రాదికి అంటే బెజవాడ అవతలి ప్రాంతాలకు వెళ్ళారు. ఇదే అదునైన సమయం అని బావమరిది సీతయ్య ను ప్రేరేపించాడు బావ సుబ్బయ్య. సీతయ్య ప్లాన్ వేశాడు. తన నౌకరుకు విషం పూసిన సొర ముల్లు ఇచ్చి, చింతయ్య పై రహశ్యం గా ప్రయోగించమని చెప్పి పంపాడు. ముస్తాబాద్ లో గొర్రెల మందల దగ్గర నిద్ర పోతున్న చింతయ్యను ఆ నౌకరు విషం వున్న ఆ సొర ముల్లు తో పొడిచి హత్య చేశాడు. చింతయ్య బాధ భరించ లేక చని పోయాడు. తమ్ముడు భోగయ్య అన్న శవాన్ని ఉయ్యూరు చేరుస్తాడు. ఈ వార్త విని వీరమ్మ తల్లడిల్లి పోతుంది. తాను గాడం గా ప్రేమించిన భర్త తో సహ గమనం చేయాలని నిస్చ యించుకొంది. తన భర్త హత్యకు కారణం సుబ్బయ్య అని తెలుసు కోని, అతని వంశం నిర్వంశం కావాలని శపించింది. సుబ్బయ్య అకస్మాత్తు గా చని పోయాడు. అతనితో అతని వంశము అంతరించింది. వీరమ్మ పుట్టినింటి వారు ఈమెను మళ్ళీ పెళ్లి చేసుకోమని బల వంత పెట్టారు. ఆమె కు కోపం వచ్చి పుట్టి నింటి వారిని కూడా "నిర్వంశం "కావాలని శాపంపెట్టింది. సతీ సహగమనానికి ఉయ్యూరు జమీందారు, గోల్కొండ నవాబు ప్రతినిధి జిన్నా సాహెబ్ అంగీకరించారు. వీరమ్మ మహిమలు వెంట వెంటనే బయట పడుతూ, ఆమె అంటే అందరి లో భక్తీ ఏర్పడింది. చింతయ్య కు చితి ఏర్పాటు చేయించారు. వీరమ్మ కు అగ్ని గుండం ఏర్పాటు అయింది. గుండం తవ్వ టానికి ఉప్పర కులస్తులు ఒప్పుకోక పోతే, మాదిగ వారు వచ్చి తవ్వారట అందుకే సిడి బండి నాడు ఆ కులానికి ప్రాధాన్యత ఏర్పడింది. ముత్తైదువులు పసుపు దంచుతుంటే, రోలు పగిలింది. వీరమ్మ తల్లి మోకాలు అడ్డు పెట్టి, తానూ రోకటి పోతూ వేసింది. ముత్తైదువులకు పసుపు,కుంకుమ లు పంచి పెట్టింది. ఆమె దంచిన రోలు ఇప్పటికీ ఆలయం దగ్గర కన్పిస్తుంది. చింతయ్య చితికి తమ్ముడు భోగయ్య నిప్పు అంటించాడు. వేలాది ప్రజలు భోరున విల పిస్తుండగా, అత్తా మామలు, బంధు గణం శోక సముద్రం లో మునిగి ఉండ గా పుణ్య స్త్రీలతో, తోడి కొడాలి తో,"పారెళ్ళు "పెట్టించుకొని, పెళ్లి కూతురు లా, పుష్పాలతో శిరోజాలను అలంకరించు కోని, సాధ్వీమ తల్లి,పతివ్రతా శిరోమణి,వీరమ్మ తల్లి,భర్త చితికి మూడు సార్లు ప్రదక్షిణం చేసి,భగ భగ మండే ఆ మంటలో తానూ,భర్త చితి పై చేరి అగ్ని గుండం లో సహ గమనం చేసింది.ఆదర్శ మహిళ గా,మహిమ గల తల్లి గా ఆ నాటి నుంచి, ఈ నాటి వరకు ప్రజల నీరాజనాలు అందు కొంటోంది. రాజ ప్రతినిధి జిన్నా సాహెబ్ వీరమ్మ నమస్కారం చేసి, ఇంటికి వెళ్లి నిద్ర పోయాడు. ఆ రాత్రి నిద్ర లో వీరమ్మ భర్త చింతయ్య తో సహా మహా తేజో వంతం గా, సర్వాలంకార శోభ తో,కన్పించింది. స్త్రీలు పూజలు చేస్తున్నట్లు,వీరమ్మ వారి కోర్కెలు తీరుస్తు న్నట్లు, గండ దీపాల కాంతి లో అమ్మ తల్లి,ఒక దుష్ట శక్తిని కాలితో తన్నుతూ ఉయ్యాల ఊగు తున్నట్లు గుడి పక్కనే పెద్ద తటాకం వున్నట్లు, అందులో వికసించిన తామర పూలున్నట్లు సాహెబ్ కి కల లో కన్పించిందట. ఉదయం లేచి జమీందారు ను పిలి పించారు.జమీందార్ కు కూడా అలాంటి స్వప్నమే వచ్చి నట్లు చెప్పారట చింతయ్య మరణానికి కారకు లెవరో తెలుసు కోవ టానికి వేగుల్ని పంపారు. సుబ్బయ్యే కారణం అని అమ్మ వారి సహ గమనం రోజే తీవ్ర మైన బాధ తో అతడు మరణిం చాడని తెలుసు కున్నారు.సుబ్బయ్య వంశం సర్వ నాశనమై చివరికి వారసులెవరు లేకుండా నిర్వంశం అయింది.

### ఆలయ నిర్మాణం-తిరునాళ్ళ ఏర్పాట్లు

అందరూ ఆలోచించి,వీరమ్మ అత్త మామ ల తో సంప్రదించి,గ్రామస్తులతో సమా వేశం జరిపి, సహగమనం జరిగిన చోటు లో ఆలయాన్ని నిర్మించారు.చెరువు తవ్వించారు.వీరమ్మ,చింతయ్య ల విగ్రహాలను ఉయ్యాల స్తంభాలను తయారు చేయించారు. జిన్నా, జమీందారు లు సమక్షం లో భక్త జన సందోహం మధ్య వైభవం గా ప్రతిష్ట జరిగింది.ఆలయం ఉయ్యాల స్తంభాల ఖర్చును జిన్నా గారే పెట్టు కొన్నారు.చెరువును తవ్వించిన ఖర్చు,ప్రతి ఏటా మాఘ శుద్ధ ఏకాదశి నుండి పదిహేను రోజులు పాటు జరిగే ఉత్సవ ఖర్చు జమీందారు భరించారు.ఆ నాటి నుంచి ముందుగా మెట్టి నింటి వారు తర్వాత జిన్నా రాజు తర్వాత గ్రామస్తులు అమ్మ వారి ఉత్స వాలను ప్రారంభించి కొనసాగించారు. పారు పూడి వంశం వారినీ,జమీందారునీ, ప్రభుత్వాధి కారులని ధర్మ కర్తలు గా జిన్నా నియమించారు.అంటే వీరమ్మ తల్లి తిరుణాలను ప్రభుత్వ పరంగా నిర్వ హించే ఏర్పాటు చేశారన్న మాట.అందుకే నేటికీ పోలీసు వారిచ్చే పసుపు కుంకుమ చీరే సారే లతో సంబరాలు ప్రారంభ మవటం ఆన వాయితీ గా వస్తోంది. అమ్మ వారు ఉయ్యాల ఊగే ప్రదేశం లో ఏ కట్టడమూ వుండదు. తన భర్తనూ హత్య చేయించిన కిరాతకుడు సుబ్బయ్య ను కాలితో తన్ని,చిరు నవ్వు చిన్దిస్తున్నట్లు ఉయ్యాల ఊగటం లో అంత రార్ధం.ఆమె సహగమనం చేసిన రెండు మూడు రోజులకే మాఘ శుద్ధ ఏకాదశి రావటం అదే భీష్మ ఏకాదశి కావటం ఆ రోజూ నుంచే ఉత్స వాలు ప్రారంబించటం జరుగు తోంది. చరిత్ర కాల గర్భం లో కలిసినా,వీరమ్మ తల్లి మహిమలు నిత్య నూతనం.నమ్మిన వారికి నమ్మి నంత శుభం చేకూర్చే తల్లి వీరమ్మ.తిరునాళ్ళ పదిహేను రోజుల్లో ను,ఉయ్యూరు లో ఏ ఇంట్లోను పసుపు దంచరు,కుంకుమ తయారు చేయరు.ముందే సిద్ధం చేసు కొంటారు.కారం కూడా కొట్టరు.ఇవి స్వచ్చందం గా అందరు పాటించే నియమాలే.తిరునాళ్ళ లో అమ్మ వారికి సాధారణంగా అందరు చీరే పసుపు కుంకుమ పెట్టటం అలా వాటు. అంతే కాక ఆ తర్వాత ఎవరింట్లో నైనా వివాహం లాంటి శుభ సందర్భాలు వచ్చి నప్పుడు కూడా చీరా సారే పెడుతుంటారు మెట్టి నింట్లో వున్న అమ్మ వారికి ".అమ్మ వారి చీరలు" అని ప్రత్యేకం గా అందరికి అందు బాటైన ధరలో ప్రతి వస్త్ర దుకాణం లో ను లభిస్తాయి. ఆమె పవిత్రత ను ఇలా తర తరాలుగా పాటిస్తూ,నేటికీ నిల బెట్టు కొంటున్నారు ఉయ్యూరు,పరిసర గ్రామాల వారు అమ్మ వారి ఊరేగింపులో జనరేటర్ తో అమర్చే విద్యుత్ బల్బుల శోభ ఆకట్టు కొంటుంది. యాదవ కులస్తులు తిరునాళ్ళ రోజుల్లో వివాహాలు చేయరు.పెళ్లి అయిన వాళ్ళు కూడా,ఆ పవిత్ర దినాలలో బ్రహ్మ చర్యం పాటించి,వంశ ప్రతిష్టను నిల బెట్టు కొంటారు. బంధువులను పిల్చుకొని విందు భోజనాలు ఏర్పాటు చేసు కొంటారు. అంతా పెళ్లి శోభ లాగా వుంటుంది. ఇప్పటికీ పారు పొడి వంశాస్తులే ఆలయ పూజార్లు. ఆలయానికి చాలా ఎకరాల పంట పొలాలున్నాయి. ఇదే వీరమ్మ తల్లి పుణ్య చరిత్ర... సర్వేజన సుఖినోభవంతు..

## ప్రయాణికుల సౌకర్యార్థం లిఫ్ట్ ఏర్పాటు చేయాలి



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మచిలీపట్నం రైల్వే స్టేషన్ లో ప్రయాణికుల సౌకర్యార్థం త్వరితగతిన లిఫ్ట్ ఏర్పాటు పనులకు చర్యలు తీసుకోవాలని రైల్వే స్టేషన్ మాస్టర్ పి. నాగేశ్వరరావు కు, బీ.సీ సంక్షేమ సంఘం కృష్ణా జిల్లా అధ్యక్షులు శేకుబోయిన సుబ్రమణ్యం శనివారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సుబ్రమణ్యం మాట్లాడుతూ రైల్వే స్టేషన్లో ప్లాట్ఫారంలు మారుటకు దివ్యాంగులు, వృద్ధులు, పిల్లలు మొదలగు ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లనేని బాలశౌరికి సంబంధిత అంశంపై వినతి పత్రం సమర్పించామన్నారు. వెంటనే స్పందించిన బాలశౌరి అమృత్ స్టేషన్ పథకం కింద లిఫ్ట్ సౌకర్యంతో పాటు ఎస్కలేటర్, ప్లాట్ఫారంపై షెల్టర్ల నిర్మాణం, స్టేషన్ ఎలివేషన్ వంటి సదుపాయాల నిమిత్తం రూ.25 కోట్లతో చర్యలు తీసుకుంటున్నట్లుగా పత్రికలో వార్త ప్రచురితమైన సంగతిని ఆయన గుర్తు చేశారు. దీనిపై పనులను వేగవంతం చేసే దిశగా చర్యలు తీసుకోవాలని స్టేషన్ మాస్టర్ కి వినతిపత్రం సమర్పించామన్నారు. ఈనెల 26న అమృత్ స్టేషన్ పథకాన్ని భారత ప్రధాని నరేంద్ర మోదీ వర్చువల్ గా పనులకు శంకుస్థాపన చేసి పనులను ప్రారంభిస్తారని రైల్వేస్టేషన్ మాస్టర్ వివరించారని శేకుబోయిన తెలిపారు. ఈ కార్యక్రమంలోజోగి శివ, కోమటి శ్రీను, బెల్లంకొండ రవి, నిక్కు రాధాకృష్ణ, మురాల వెంకటేశ్వరరావు, జన్ను గోవిందు, ఎం. గోపి కృష్ణ, తదితర బీ.సీ నాయకులు పాల్గొన్నారు.

## రిజిస్ట్రేషన్ల ప్రక్రియను వేగవంతం చేయాలి



**ఎన్టీఆర్ జిల్లా బ్యూరో, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక కార్యక్రమం నవరత్నాలు-పేదలందరికీ ఇళ్ల పథకం ద్వారా లబ్ధిదారులకు అందించిన ఇళ్ల స్థలాల పట్టాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తిచేసేందుకు కృషిచేయాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టర్ డిల్లీరావు.. జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్‌తో కలిసి వర్చువల్‌గా ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్ల ప్రక్రియలో పురోగతిపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ సజావుగా సాగుతోందని.. ఇంకా మిగిలిన వాటికి కూడా రిజిస్ట్రేషన్ల ప్రక్రియను పూర్తిచేసేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామ, వార్డు సచివాలయాల వారీగా, లేఅవుట్ల వారీగా మిగిలియున్న లబ్ధిదారులను సమీకరించి.. రిజిస్ట్రేషన్లు పూర్తిచేయాలని.. ఏదైనా సమస్య ఉంటే తక్షణం ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని స్పష్టం చేశారు. జాయింట్ సబ్ రిజిస్ట్రార్, వీఆర్వో తదితరులతో పటిష్ట సమన్వయంతో, బృంద స్ఫూర్తితో వ్యవహరిస్తూ లక్ష్యాలకు అనుగుణంగా ప్రక్రియను పూర్తిచేయాలన్నారు. స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా చూడాలని కలెక్టర్ డిల్లీరావు ఆదేశించారు. టెలికాన్ఫరెన్స్‌లో డీఆర్వో వి.శ్రీనివాసరావు, ఆర్డీవోలు సీహెచ్ భవానీ శంకర్, పి.సాయిబాబు, కె.మాధవి, మునిసిపల్ కమిషనర్లు, తహసీల్దార్లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చైతన్య విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్సీ అరుణ్

**నందిగామ, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్ :** స్థానిక రైతు పేటలో శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఆల్ ఇండియా లెవెల్ లో జరిగిన నాలెడ్జ్ అసెస్మెంట్ టెస్ట్ 'రెండవ లెవెల్' లో ఉత్తమ ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపల్ గుత్తా ప్రదీప్ అన్నారు.మొత్తంగా 48 మంది విద్యార్థులు ఈ ఆల్ ఇండియా పోటీలలో సెలెక్ట్ అయ్యారని వీరిలో నలుగురు విద్యార్థులు శశిప్రియ,వర్ష, రోహిత్ కుమార్, శాంకరి శ్రీ లాస్య నగదు బహుమతిని అదే విధంగా మిగిలిన వారు గోల్డ్ మెడల్స్ ను మెరిట్ సర్టిఫికెట్స్ ను సాధించారు అని అన్నారు. ఈ విద్యార్థిని విద్యార్థులను ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అభినందించారు. విద్యార్థినీ విద్యార్థులు మాట్లాడుతూ తమ పాఠశాలలో జరిగే సి బ్యాచ్ కరకులం ఒలంపియాడ్ ఎగ్జామ్స్ మీద ప్రత్యేక శిక్షణ ఈ విజయానికి సహకరించాయని తెలియపరిచారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎట్టి పరిస్థితుల్లో మీరు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మంచి 'ఐఐటియన్స్' గా దేశానికి సేవ చేయాలని ఎమ్మెల్సీ అరుణ్ కుమార్ వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ఈజిఎం, మురళీకృష్ణ,ఆర్ఐ వినోద్,డీన్ రవికుమార్ సి బ్యాచ్ ఇంచార్జ్, రామాంజనేయులు వైస్ ప్రిన్సిపల్ వరుణ్ పాల్గొన్నారు.



## ఎమ్మెల్సీని సత్కరించిన గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్

**నందిగామ, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఎమ్మెల్సీ కార్యాలయంలో శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్‌ని మర్యాదపూర్వకంగా ఏపీ ఎస్సీ,ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కలిశారు.ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల ప్రమోషన్లు రోస్టర్ విధానం రిజర్వేషన్ల అంశాలపై సమీక్షకు ఏర్పాటుచేసిన మిడిల్ లెవెల్ కమిటీ స్థానంలో ఐ.ఏ.ఎస్.ల కమిటీని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వుల జారీ చేయడం,ఏపీ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల తరఫున వారి సంక్షేమానికి.. అభివృద్ధికి వెన్నుదన్నుగా నిలిచి.. సంఘ చీఫ్ పాట్రాన్‌గా ప్రభుత్వానికి –ఉద్యోగులకు మధ్య వారధిగా నిలిచి.. సమస్య పరిష్కారానికి కృషి చేసిన ఎమ్మెల్సీకి కృతజ్ఞతలు తెలిపి గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు సత్కరించారు.రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏం. సునీల్ కుమార్ నేతృత్వంలోని ఏపీ ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఆఫీసర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు, సభ్యులు, పలువురు ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## నందిగామలో ఉద్యోగులు నిరసన ప్రదర్శన




**నందిగామ, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:**ఉద్యోగ ఉపాధ్యాయ పెన్షనర్ల ఎపి జెఎసి పిలుపుమేరకు నందిగామ తాలూకా యూనిట్ ఏపీ ఎన్జీవో అసోసియేషన్ నాయకులు షేక్ బాషా సెక్రటరీ ఆధ్వర్యంలో శని వారం నందిగామ తాలూకా ఆఫీసు వద్ద ధర్నా చేశారు. 12 వ పిఆర్సి లో 30% ఫిట్‌మెంట్ ఇవ్వాలని, పెండింగ్ డిఎ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సిపిఎస్ ఉద్యోగస్తులకు ఒపిఎస్ గా మార్చాలని కోరారు. అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు ఫుల్ టైమ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాల ఉద్యోగులకు 62 సంవత్సరాల వయోపరిమితి నీ పెంచాలని డిమాండ్ చేశారు. పదవి విరమణ చేసిన ఉద్యోగులు గ్రాడ్యుటీ పెన్షన్ ఇవ్వాలని, ఎయిడెడ్ ఉద్యోగస్తులకు కారుణ్య నియామకాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. 15,00,000 మంది ఉద్యోగులకు పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 27వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం నీ విజయవంతం చేయాలని కోరారు. నాయకులు సాయిరాం, వీరపాల్, షేక్ మహమ్మద్ షరీఫ్,పెన్షనర్ల అసోసియేషన్ పిల్లి జయరాజు, గుంటి వెంకటరత్నం, మాధవరావు, యుటిఎఫ్ అసోసియేషన్ నాయకులు బెనర్జీ, గంగరాజు, నర్సింహా రావు,మండది వెంకటేశ్వర రావు,భాను,ఆర్ ఎల్ నరసింహారావు,రెడ్డీ, షేక్ ఈశ్రత్,పంచాయతీ కార్యదర్శులు,ఐసీడీఎస్ ఉద్యోగులు, వెటర్నరీ ఉద్యోగులు, రెవెన్యూ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## డిమాండ్ల సాధనకు ఆందోళన



**గుడివాడ, మేజర్ న్యూస్:** ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ప్రభుత్వ ఉద్యోగుల డిమాండ్ల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించడం లేదని గుడివాడ డివిజన్ ఏపీ ఎన్జీవో నాయకులు పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లు తమ డిమాండ్ల సాధనపై గుడివాడ ఆర్డిఓ కార్యాలయం ఎదుట శనివారం నిరాహార దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఏపీఎన్జీవో గుడివాడ శాఖ అధ్యక్షులు రాజేంద్ర మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధన కోసం ఈ నెల 14వ తేదీ నుండి వివిధ రకాలుగా తమ నిరసనను వ్యక్తం చేస్తున్నా ప్రభుత్వం నేటికీ తమ సమస్యలు పట్టించుకోవడం లేదన్నారు. ప్రభుత్వం తన వైఖరి మార్చుకోకపోతే ఈనెల 27వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా చలో అసెంబ్లీ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎన్జీవోస్ గుడివాడ శాఖ నాయకులు పలువురు ప్రసంగించారు.

# కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్ చైర్ల పంపిణీ



**మచిలీపట్నం, మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి కొల్లు రవీంద్ర సతీమణి కొల్లు నీలిమ కే పి టి పాలెంలో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో పర్యటిస్తున్న సందర్భంగా పెద్ద సింగ్ జ్యోతి పెద్ద సింగ్ బేబీ తల్లిదండ్రులు కొల్లు నీలిమ దృష్టికి వారి సమస్యలను తీసుకువచ్చారు. తమ పిల్లలు దివ్యాంగులు వారిని ఎటు తీసుకు వెళ్లడానికి ఇబ్బందిగా ఉంది పిల్లలు పెద్దవాళ్ళు అవుతున్నారు. అందువల్ల వారికి వీల్ చైర్లు పంపిణీ చేయాలని విజ్ఞప్తి చేశారు. వారి విజ్ఞప్తిని మన్నించి కొల్లు నీలిమ కొల్లు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వీల్ చైర్లను పంపిణీ చేయడం జరిగింది. పెద్ద సింగ్ జ్యోతి, పెద్ద సింగ్ బేబీకి వీల్ చైర్లు పంపిణీ చేసి వారి ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించింది. ఈ సందర్భంగా కొల్లు నీలిమ మాట్లాడుతూ దివ్యాంగుల చట్టాలు ఎన్ని వచ్చినా వాటిని అమలుపరచడంలో అనేక సాకులు చెబుతున్నది ఈ ప్రభుత్వం దివ్యాంగులను కూడా మానవ వనరులుగా గుర్తించాలని అలాగే మానవసేవే మాధవసేవ స్ఫూర్తితో వీరి తల్లిదండ్రులు వీరి చేస్తున్న సేవలు మాటల్లో చెప్పలేనివని, ఆ కష్టం ఏంటో నాకు వ్యక్తిగతంగా తెలుసని నీలిమ పేర్కొన్నారు. దివ్యాంగుల కోసం గతంలో తెలుగుదేశం ప్రభుత్వంలో స్పర్శ అనే రిహాబిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేసి దాదాపు 30 మంది దివ్యాంగులకు పరిచర్యలు చేయడం జరిగిందని ఆర్థికంగా వెనుకబడిన వారి తల్లిదండ్రులకు వైద్యం కోసం ఆర్థిక సహాయం చేయించి వారిలో మనోధైర్యాన్ని నింపే కార్యక్రమం చేయడం జరిగిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో లంకే నారాయణప్రసాద్ మాజీ జడ్పిటిసి, బొడ్డు శ్రీనివాస్ మాజీ కౌన్సిలర్, డివిజన్ ఇంచార్జ్ తిరుమని నారాయణ, మాజీ మత్స్యకార జిల్లా అధ్యక్షుడు కోకిలి గడ్డ నాగ రమేష్, యూనిట్ ఇంచర్జీలులంకే హరికృష్ణ జిల్లా సీతారామయ్య, మాజీ సర్పంచ్ కూనపురెడ్డి యానాదిరావు, ఒడుగు నాగ పోతురాజు, ఒడుగు నాగరాజు, వల్లభనేని వెంకటేశ్వరరావు, ఒడుగు కిషోర్, రామాని నాగరాజు, చిలకలపూడి నాగసూరి, కొక్కిలిగడ్డ నాగేశ్వరరావు, తోట రాంబాబు, మోకా ప్రసాద్, నాయకులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## మినుము పంట సస్యరక్షణ చర్యలు



**మొవ్వ మేజర్ న్యూస్:** మినుము పంట పై ఆశించు తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు తీసుకుని పంటను అధిక దిగుబడి సాధించాలని జిల్లా వనరుల కేంద్రం జిల్లా కోఆర్డినేటర్ కె జ్యోతి రమణి రైతులకు సూచించారు. శనివారం మండల పరిధిలోని కూచిపూడి గ్రామంలో మినుము పంట పొలాలను వ్యవసాయ శాఖ అధికారులు పరిశీలించి రైతులకు పలు సూచనలు సలహాలు అందించారు. ఈ సందర్భంగా మినుము పంటపై సీతాఫలం తెగులు, తామర పురుగులు, తలమాడు తెగులు, ఆకు మచ్చ, కాండం తెగులు వంటివి ఆశించడం కారణంగా రైతులు ఆశించిన దిగుబడి చేతికి అందదని అన్నారు. మినుము పంటపై ఆశించిన తెగుళ్ళకు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు మేరకు సస్యరక్షణ చర్యలు తీసుకుని అధిక దిగుబడిని సాధించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం ఏ డి ఏ కే. శ్రీనివాసరావు, మొవ్వ ఏడిఏ ఎస్ శ్యామల, జిల్లాలో వనరుల కేంద్రం ఏవో బి. పద్మజ మామ ఏవో కే శివప్రసాద్ కూచిపూడి వి ఏ ఏ జె. కుమార్ సోమేశ్వర్ పలువురు రైతులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమమే సీఎం వైయస్ జగనన్న లక్ష్యం ఉప్పాల



**పెదన,మేజర్ న్యూస్ :** పేద బడుగు బలహీన వర్గ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన అందిస్తున్నారని నియోజవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ ఉప్పల రమేష్( రాము) అన్నారు. ఈ మేరకు మండల పరిధిలో గల పలు గ్రామాలను విస్తృతంగా పర్యటించి ప్రజా దీవెన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికి వచ్చేసార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై రెండుసార్లు బటన్ నొక్కి పార్లమెంటు సభ్యులకు అసెంబ్లీ అభ్యర్థికి రెండుసార్లు బటన్ నొక్కి జగనన్నకు అఖండ విజయాన్ని అందించాలని కోరారు. ప్రజలకు ఇచ్చిన హామీలను 100 / 100 శాతం అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ పరిపాలనలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని ముఖ్యమంత్రి వైయస్ జగన్ కు అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి



**చల్లపల్లి మేజర్ న్యూస్ :** చంద్రబాబుతోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని చంద్రశేఖర్ (చందు) పేర్కొన్నారు. మై ఫస్ట్ ఓట్ ఫర్ సిబిఎన్ కార్యక్రమం చల్లపల్లిలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన చందు మాట్లాడుతూ యువత దేశానికి మార్గదర్శకులు అన్నారు. యువతను అభివృద్ధి పథంలో నడిపించేందుకు చంద్రబాబు ముందు చూపుతో 1994లోనే హైటెక్ సిటీ నిర్మించారని గుర్తు చేశారు. చంద్రబాబు నాయుడు రాష్ట్రంలో అభివృద్ధి సృష్టిస్తే నేటి నాయకులు విధ్వంసం సృష్టిస్తున్నారని విమర్శించారు. 2019 నుండి 2024 వరకు రాష్ట్రంలో అభివృద్ధి కనుమరుగైందని విమర్శించారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి పరిపాలనలో ప్రతి కుటుంబం తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని రోడ్లన్నీ అధ్వాన్నంగా తయారయ్యాయని విమర్శించారు. చదువుకున్న విద్యార్థులు పక్క రాష్ట్రాలకు వెళ్లి ఉద్యోగాలు చేసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వంలో రాష్ట్రానికి అనేక కంపెనీలు వచ్చాయని, జగన్ దోపిడీ తట్టుకోలేక కంపెనీలన్నీ రాష్ట్రం వదిలి పారిపోయాయని ఎద్దేవా చేశారు. ఓటు ఎంతో విలువైనదని, ఎవరికి ఓటు వేస్తే జీవితాలు బాగుపడతాయో, ఉద్యోగాలు వస్తాయో యువత ఆలోచించుకోని ఓటు వేయాలని సూచించారు. యువత వేసే తొలి ఓటు వారి జీవితానికి భరోసా ఇచ్చే విధంగా ఉండాలని తెలిపారు. యువత భవిష్యత్తు కోసం నారా లోకేష్ యువగళం పేరుతో ఈ అరాచక ప్రభుత్వంపై పోరాటం చేస్తున్నారని, అధికారంలోకి రాగానే నిరుద్యోగులకు 20 లక్షల ఉద్యోగాలు, డిగ్రీ చదివిన ప్రతి విద్యార్థికి మూడు వేలు నిరుద్యోగ భృతి ఇచ్చేందుకు తెలుగుదేశం పార్టీ కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్, మండల పార్టీ అధ్యక్షుడు మోర్ల రాంబాబు, ఎంపీపీ కోట విజయ రాధిక, సర్పంచ్ పైడిపాముల కృష్ణకుమారి, ఉపసర్పంచ్ ముమ్మనేని రాజకుమార్ (నాని), రావి రత్నగిరి, మద్దూరి కాంతారావు, కోఆప్షన్ సభ్యులు షేక్ నబీ ఘోరీ, ఎంపీటీసీ సభ్యురాలు పైడిపాముల స్వప్న తదితరులు పాల్గొన్నారు.



# నాయకుడంటే ప్రజల మీద అజమాయిషీ చేయకూడదు

## సీఎం జగన్ లా ప్రజలకు సేవ చేయాలి : ఎంపీ కేశినేని నాని



**జి.కొండూరు మేజర్ న్యూస్ :** జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణంలో జి. కొండూరు మండలంలోని డ్వాక్రా సంఘాల అక్క చెల్లెమ్మలకు వై.యస్.ఆర్ ఆసరా చెక్కుల పంపిణీ కార్యక్రమంలో మైలవరం నియోజకవర్గ వైస్సార్సీపీ సమన్వయకర్త సర్నాల తిరుపతిరావు యాదవ్ తో కలసి పాల్గొన్న విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) ఈ సందర్భంగా ఎంపీ కేశినేని నాని మాట్లాడుతూ.సీఎం జగన్ అందిస్తున్న సంక్షేమ పథకాలు నుండి వస్తున్న నిజమైన సంతోషం మీలో చూస్తున్నఒక మహిళ మాట్లాడుతూ... నేను ఒక్కదాన్నే 58వేల రూపాయలు లబ్ది పొందానని, మరో మహిళ మాట్లాడుతూ సబ్సిడీ, విద్యా దీవెన, అమ్మ ఒడి ద్వారా తన కుటుంబం దాదాపు 5లక్షల రూపాయలు లబ్ది పొందామని చెప్తుంటే చాలా ఆనందంగా ఉందిఇలా జగన్ సంక్షేమ పథకాల ద్వారా రాష్టం మొత్తం మీద ప్రతి ఇంట్లోనూ సంతోషం వెల్లివిరిస్తుందిప్రపంచంలోని ఏ దేశంలోనూ లేనన్ని సంక్షేమ పథకాలు మన రాష్ట్రంలో అమలుచేస్తున్న ఘనత మన ప్రియతమ సీఎం జగన్ దికరోనా వల్ల రాష్ట్రం ఇబ్బందులకు గురైనా కూడా ఏ ఒక్కరికీ సంక్షేమ పథకాలు ఆపలేదుఇచ్చిన ప్రతీ మాట తప్పేది చంద్రబాబు నాయుడు నైజం - గతంలో డ్వాక్రా మహిళలకు రుణమాఫీ అని పచ్చి మోసం చేసిన వ్యక్తి చంద్రబాబుబాబు షూరిటీ, భవిష్యత్ కి గ్యారంటీ అని తన పనికిమాలిన కొడుకు భవిష్యత్ కోసం మళ్ళీ ప్రజలను మోసం చేయడానికి వస్తున్నారు జాగ్రత్త!భారతదేశంలో ఎక్కడా లేని విధంగా దాదాపు రూ.2,80,000 కోట్లు నేరుగా లబ్ధిదారుల ఖాతాలలోకి వేసిన ఘనుడు సీఎం జగన్నా. బి.ఆర్. అంబేద్కర్ చిన్నతనం నుండి ఎన్నో కష్టనష్టాలు పడి, ఉన్నత చదువులు చదువుకుని, దేశానికే రాజ్యాంగం అందించారుఅంబేద్కర్ స్ఫూర్తితో మన పిల్లలు కూడా ఉన్నత విద్యాబ్యాసం చేయాలనీ నాడు-నేడు ద్వారా అనేక సంస్కరణలు తెస్తున్నారుబడుగు బలహీన వర్గాల వారికీ రాజకీయంగా మద్దత్తు ఇస్తూ మైలవరం నియోజకవర్గంలో మన అందరికీ అందుబాటులో ఉండే, మన మనిషి సర్నాల తిరుపతిరావు యాదవ్‌ని నియోజకవర్గ ఇంచార్జ గా నియమించారు సీఎం జగన్ మోహన్ రెడ్డిసీఎం మీద నమ్మకం మైలవరం సీట్ గెలిపించి బహుమతిగా ఇద్దాంజగన్ మన కోసం దాదాపు 250 సార్లు బటన్ నొక్కారు - ఈ ఎలక్షన్స్ లో మనం 2 సార్లు బటన్ నొక్కివైఎస్ఆర్సిపి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు ఫ్యాన్ గుర్తు మీద ఓటు వేసి గెలిపించడం ద్వారా మళ్ళీ సీఎం గా జగన్ ని గెలిపించుకుందాంఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి, జి.కొండూరు మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు వేములకొండ,లక్ష్మీ తిరుపతమ్మ, జి.కొండూ రు జడ్పిటిసి మందా.జక్రధరరావు, సర్పంచ్ మండల.అరుణ, మండలి సమాఖ్య అధ్యక్షులు చింతల.అశ్విని, మాజీ వైస్-చైర్మన్ వేములకొండ రాంబాబు, మండల పార్టీ అధ్యక్షులు లీలా శ్రీనివాసరావు, మండల సచివాలయ కన్వీనర్ కాజా బ్రహ్మం, సీనియర్ నాయకుడు వేములకొండ.సాంబయ్య, కేడీసీసీ బ్యాంకు డైరెక్టర్ రవీంద్ర రాణా, వైస్ ఎంపీపీలు ఈలప్రోలు తేజశ్రీ, పుప్పాల సుబ్బారావు, ఎంపీటీసీలు వేములకొండ శైలజ, కందుల యేసురాజు, కో-ఆప్షన్ మెంబర్ షేక్.హుస్సేన్, గ్రామ పంచాయతీ అధ్యక్షులు వేములకొండ. విష్ణు, కవులూరు సర్పంచ్ కొండా. మరియమ్మ, వెంకటాపురం ఎంపీటీసీ యరమల విజయశ్రీ, కట్టుబడిపాలెం ఎంపీటీసీ చెన్నూరు భారతి, కుంటముక్కల సర్పంచ్ వంగూరి. కుమారి, చెవుటూరు సర్పంచ్ పిన్నిబోయిన శ్రీదేవి, కోడూరు సర్పంచ్ వంగూరి ప్రసాద్, ఎంపీటీసీ జంగం రామారావు, గడ్డమణుగు సర్పంచ్ ప్రత్తిపాటి రవీంద్ర కుమార్, గంగినేని సర్పంచ్ పిల్లి. రామారావు, దుగ్గిరాలపాడు సర్పంచ్ జడా. రాంబాబు, తెల్లదేవరపాడు సర్పంచ్ ఉమ్మడి. ప్రసాద్, మునగపాడు సర్పంచ్ పగడాల. వెంకటేశ్వరరావు, డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీనివాసరావు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద ఎత్తున డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## వాలంటీర్లకు అవార్డులు అందజేత



జి. కొండూరు హై స్కూల్లో నిర్వహించిన వాలంటీర్లకు వందనం కార్యక్రమం లో భాగంగా ముఖ్య అతిధిగా విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని నాని శ్రీనివాస్ పాల్గొని సేవ వజ్ర, సేవ రత్న కింద అవార్డులు పొందిన వాలంటీర్లకు స్థానిక నాయకులు ప్రజాప్రతినిదుల తో కలిసి అవార్డుల ప్రధానం చేసి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మైలవరం సమన్వయకర్త తిరుపతి రావు ఏఎంసి చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి,ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ, జడ్పీటీసీ జక్రదరరావు, మండల పార్టీ కన్వీనర్ లీలా శ్రీనివాస్,సచివాలయ కన్వీనర్ కాజా బ్రాహ్మయ్య, జిల్లా డైరెక్టర్ రవీంద్ర రాణా,మాజీ జిల్లా వైస్ చైర్మన్ వేములకొండ రాంబాబు, వైస్ ఎంపీపీ పుప్పాల సుబ్బారావు, గ్రామ సర్పంచ్ మండల అరుణ, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు,గ్రామ పార్టీ అధ్యక్షుడు వేములకొండ విష్ణు మహిళలు పాల్గొన్నారు.



## నాలుగో వార్డులో బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ

**నందిగామ, ఫిబ్రవరి 17, మేజర్ న్యూస్:** పట్టణంలో 4వ వార్డ్ లోబాబు ష్యూరిటీ...భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమం ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ చంద్రబాబును గెలిపించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది.రాష్టం అన్ని విధాలా అభివృద్ది చెందాలంటే రాబోయే ఎన్నికల్లో టిడిపి ని గెలిపించి, వైకాపాను ఇంటికి సాగనంపాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షుడు ఏచూరి రాము, పట్టణ ప్రధాన కార్యదర్శి కాసర్ల లక్ష్మీనారాయణ, పట్టణ ఫోన్ కోఆర్డినేటర్ కొత్త రోజుల శ్రీనివాసాచారి, సీనియర్ నాయకులు, వడ్డెల్లి సాంబశివరావు, మనబోతుల శ్రీరామ్, అన్నవరపు వెంకటేశ్వరరావు, పోపూరి కొండలరావు, రంగిశెట్టి హుసేన్ రావు, మధుసూదన్ రావు,దారెల్లి బుజ్జి, చిక్కుళ్ళ మురళి, రవి, దాసరి సత్యం, షేక్ మౌలాలి, తదితరులు పాల్గొన్నారు.

## గొర్రెలపై దూసుకెళ్లిన టిప్పర్



**చల్లపల్లి, మేజర్ న్యూస్ :** మచిలీపట్నం ప్రధాన రహదారిపై టిప్పర్ వేగానికి గొర్రెలు బలయ్యాయి. మండల పరిధిలోని సాలిపేటలో జరిగిన ఈ ప్రమాదంలో ఏడు గొర్రెలు అక్కడికక్కడే మృతిచెందగా, మరో నాలుగు గొర్రెలకు కాళ్లు విరిగాయి. శనివారం సాయంత్రం సాలిపేట వద్ద స్మశానవాటికలో నుంచీ గొర్రెల మంద మేతమేసి బయటకువస్తుండగా, మచిలీపట్నం వైపు నుంచీ వస్తున్న టిప్పర్ గొర్రెలపైగా దూసుకువెళ్లింది. పుచ్చగడ్డ గ్రామానికి చెందిన డొక్కు కృష్ణ అనే గొర్రెల కాపరికి చెందిన ఏడు గొర్రెలు మృతిచెందగా, మరో నాలుగు గొర్రెలకు కాళ్లు విరిగాయి. పెద్ద సైజు గొర్రెలు చనిపోవటం, కొన్నింటికి కాళ్లు విరగటంతో గొర్రెల కాపరి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ఇంత ఘోర ప్రమాదం జరిగినా టిప్పర్ డ్రైవర్ వాహనాన్ని ఆపకుండా వెళ్లిపోవటంతో స్థానికులు తీవ్ర విస్మయం వ్యక్తం చేశారు. ప్రమాద సమాచారం తెలుసుకున్న చల్లపల్లి ఎస్ఐ సిహెచ్. చిన్నబాబు సంఘటనా ప్రదేశాన్ని పరిశీలించి వివరాలు సేకరించారు.

# గుడివాడ నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం



**నందివాడ మేజర్ న్యూస్:** మండలంలోని దండిగానపూడి, అనమనపూడి గ్రామాలలో బాబు ష్యూరిటి భవిష్యత్తు గ్యారంటీ, ఇంటింటికి టిడిపి కార్యక్రమాలను గుడివాడ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ వెనిగండ్ల రాము శనివారం నిర్వహించారు. దండిగనపూడి గ్రామ ప్రజలు, మహిళలు, యువకులు మంగళ హారతులు ఇస్తు, పూల వర్షం కురిపిస్తూ వీధి వీధినా రాముకు ఘన స్వాగతం పలికారు. అనంతరం క్రైస్తవ సంఘాల పెద్దలు సిఎస్ఐ చర్చిలో రాముకు ఆత్మీయ సత్కారం చేశారు. వివిధ వర్గాల ప్రజలు రాముని తమ ఇళ్లకు ఆత్మీయంగా ఆహ్వానించి ఆతిథ్యం ఇస్తున్నారు. చిన్న పెద్ద అనే వ్యత్యాసం లేకుండా వివిధ రూపాల్లో రాముపై తమకు ఉన్న అభిమానాన్ని చాటుకుంటున్నారు. తీన్మార్ డప్పు వాయిద్యాల మధ్య రాము వెంట ర్యాలీగా పాల్గొన్న టిడిపి -జనసేన పార్టీల నాయకులు కార్యకర్తలు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ నేను గుడివాడలో పుట్టినందుకు ఎంతో గర్వపడుతున్నారన్నారు. పుట్టిన గడ్డకు సేవ చేసేందుకు వచ్చిన నాపై ఇన్ని వేల మంది ఆత్మీయానురాగాలు చూపించడం నాకు భగవంతుడు ఇచ్చిన గొప్ప వరమన్నారు. నా జీవితం గుడివాడ నియోజకవర్గ ప్రజలకు అంకితం చేస్తామన్నారు. సమాజమే దేవాలయం - ప్రజలే దేవుళ్ళు అన్న సిద్ధాంతంతో ప్రజలకు మేలు చేసే కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామన్నారు. గుడివాడ ప్రజలను మోసగించేందుకు, వచ్చే గుంట నక్కలను శంకరగిరి మాన్యాలకు తరిమికొడతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, గుడివాడ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, సీనియర్ టిడిపి నాయకులు గోర్జి సత్యనారాయణ,మండల టిడిపి అధ్యక్షుడు దానేటి సన్యాసిరావు,పార్టీ నాయకులు కొడాలి రామరాజు,చాట్రగడ్డ రవి,కాకరాల సురేష్,ముళ్ళపూడి రమేష్ చౌదరి, సింగరాల రాధాకృష్ణ,అందుగుల్ల యేసు పాదం, అరికెపూడి రామశాస్త్రి,మసిముక్కు వేణు, సురపనేని సురేష్, అజిత్ చౌదరి మానేపల్లి ఝాన్సీ కుమారి,బొర్రా శాంతి పిన్నమనేని పద్మావతి, మరడాని శ్రీనివాసరావు, సురగాని సూరిబాబు,రామకూరి సాల్మన్,నంబూరి రాకేష్, విరిగిపాటి రత్న ప్రసాద్,ఉప్పలవెంకటేశ్వరరావు వీరభద్రం,వుబ నాగ రాజు, బుసనబోయిన జగన్, మోహన్ రావు,జెల్డి అమర్ బాబు,లెల్ల నాగేశ్వ రమ, వుబా గ్రేసుమ్మ, గుడివాడ జనసేన పార్టీ అధ్యక్షుడు మజ్జి శ్రీనివాస రావు, నాయకులు కొదమల గంగాధర్, జేమ్స్,రామిశెట్టి నవీన్,నియోజకవర్గ టిడిపి జనసేన ముఖ్య నాయకులు తెలుగు మహిళ, తెలుగు యువత, టిఎన్ఎస్ఎఫ్, ఐ.టీడీపీ,టీడీపీ జనసేన అనుబంధ విభాగాల నేతలు,పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.



## క్రైస్తవ హక్కుల కోసం పోరాడతాం

### ఆలిండియా క్రిస్టియన్ ఫెలోషిప్ ఫౌండర్ రాష్ట్ర అధ్యక్షుడు డేనియల్



**విజయవాడ , మేజర్ న్యూస్ :** క్రైస్తవ హక్కుల కోసం పోరాడతామని ఆలిండియా క్రిస్టియన్ ఫెలోషిప్ ఫౌండర్ రాష్ట్ర అధ్యక్షుడు డేనియల్ పోలిమెట్ల అన్నారు. శనివారం ఆయన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్రంలో ఉన్న క్రైస్తవ హక్కులపై పోరాడుతున్న క్రైస్తవ నాయకులు, కార్యకర్తలు, పాస్టర్లు , దైవ సేవకులకు ఆంధ్ర రాష్ట్రంలో అన్ని జిల్లాలు గ్రామాలలో ఏ.ఐ.సి.ఎఫ్ సేవలు కొనసాగిస్తుందన్నారు. అందులో భాగంగా ప్రత్యేకంగా క్రైస్తవ నాయకులు, క్రైస్తవ సంఘాలకు, క్రైస్తవ సేవకులు వారి సమస్యలను మీ మీ గ్రామాలలో ఏ.ఐ.సి.ఎఫ్ సేవాదళ్ నాయకుల ద్వారా మీ వద్దకు వచ్చి మీ సమస్యకు పరిష్కార దిశగా పోరాట, కార్యక్రమాలు సహాయ సహకారాలు, అందించటానికి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న అన్ని గ్రామాల్లో వున్న మా ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెలోషిప్ నాయకులు పాల్గొంటారని చెప్పారు. పూర్తి కార్యాచరణతో ఈ కార్యక్రమాన్ని క్రిస్టియన్ సోదరీ సోదరీమణులు దైవజనులు సేవకులు వారి వారి యొక్క అభ్యున్నతికి మా ఆల్ ఇండియా క్రిస్టియన్ ఫెలోషిప్ ముందుండి ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తామని, అందరూ సహకరించాలని కోరారు.